ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 04, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు






# పట్టు కోసం ఒకరు.. పాగా కోసం మరొకరు!

2వ పేజీలో...

## నాటి మిత్రులే... నేడు శత్రువులు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** రాజకీయాలలో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరనేది ఎంత వాస్తవమో ప్రస్తుత ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలను పరిశీలిస్తే స్పష్టంగా అర్థమవుతుంది. ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలను పరిశీలిస్తే స్పష్టంగా అర్థమవుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న ఏదులాపురం, మధిర, వైరా, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీలతోపాటు కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికలలో విభిన్నమైన పొత్తులు జరిగాయి. ముఖ్యంగా కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో చిత్రమైన పొత్తులకు వేదికగా నిలిచింది. నిన్న మొన్నటి వరకు మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య నువ్వా నేనా అనే రీతిలో పోటాపోటీ నెలకొంది. సిపిఐ పట్టు కోసం ప్రయత్నిస్తుండగా కాంగ్రెస్ అక్కడ పాగా వేసేందుకు రంగంలోకి దిగింది.

2023లో రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్, సిపిఐ ఉమ్మడిగా పోటీ చేశాయి.దానిలో భాగంగా కొత్త గూడెం నియోజకవర్గ స్థానాన్ని సిపిఐ పార్టీ కేటాయించింది . ఆనాడు సిపిఐ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ మద్దతుతో విజయ బావుటా ఎగరవేశారు. ఆనాటి నుండి నిన్నటి వరకు పొత్తు ధర్మం కొనసాగినా మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక అంశాల ఆధారంగా విచ్చిన్నానికి కి దారితీసింది. ప్రస్తుతం కొత్తగూడెం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కూ ణంనేని సాంబశివరావు తన పార్టీ పట్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుండగా కాంగ్రెస్ పార్టీ తరఫున మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాగా వేసేందుకు

**ఉమ్మడి ఖమ్మంలో విభిన్న రాజకీయాలు**

**మున్సిపల్ ఎన్నికలలో ఒక్కోచోట ఒక్కోరకమైన పొత్తులు**

**హస్తం !! కంకి కొడవలి మధ్య పెరిగిన దూరం**

**ఏదులాపురంలో బోణీ కొట్టిన కాంగ్రెస్**




2వ పేజీలో...

## కార్పొరేషన్‌లో తేలిన లెక్క

**60 డివిజన్ల బరిలో 354 మంది అభ్యర్థులు**

**ఒంటరి పోరులో గులాబీ పార్టీ**

**కాంగ్రెస్‌తో సిపిఎం సిపిఐతో టిడిపి పొత్తు**

**ప్రారంభమైన ఎన్నికల ప్రచారం**

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియల భాగంగా మంగళవారం మధ్యాహ్నం తో పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు దీంతో ఎన్నికల బరిలో ఎంతమంది ఉన్నారని లెక్క తేలింది. 60 డివిజన్లకు గాను సరైన పత్రాలు లేని కారణంగా స్క్రూటినిలో కొన్ని నామినేషన్లను అధికారులు రద్దు చేశారు దీంతో 592 మంది అభ్యర్థులుగా ఉన్నారు ఆ తర్వాత ఆదివారం సోమవారం మంగళవారం మూడు రోజులపాటు ఉపసంహరణల ప్రక్రియ కొనసాగడంతో 234 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 60 డివిజన్లో గాను మొత్తం 358 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు ఈ మేరకు ఆయా పార్టీ చేసిన అభ్యర్థులకు పార్టీ గుర్తులను స్వతంత్రంగా బరిలో ఉన్న అభ్యర్థులకు ఇతర గుర్తులను కేటాయించారు. గుర్తులు కేటాయింపులు జరగడంతో అన్ని వార్డులు అభ్యర్థులు జోరుగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

## ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ

**ఖమ్మం, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలో యూరియా పంపిణీ ఫర్టిలైజర్ యాప్ ద్వారా విజ యవంతంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనవరి, 29వ తేదీ నుండి యూరియా పంపిణి యాప్ ద్వారా జరుగుతుందని, ఈ వారం రోజుల్లో 25252 మంది రైతులు 108721 యూరియా



2వ పేజీలో...

## మేడారం జాతరతో ఖమ్మం ఆర్టీసీకి రూ.3.28 కోట్ల ఆదాయం

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:**

మేడారం సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) ఖమ్మం రీజియన్‌కు గణనీయమైన ఆదాయం లభించింది. ఈ జాతర ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా ఖమ్మం ఆర్టీసీకి మొత్తం రూ.3,28,39,181 ఆదాయం వచ్చినట్లు టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రిజినల్ మేనేజర్ సరి రామ్ వెల్లడించారు.



2వ పేజీలో...

# హాస్నాబాద్ సామాజిక తనిఖీ గ్రామసభలో అవకతవకలు...

## రికార్డుల నిర్వహణలో కార్యదర్శి విఫలం..!

## లక్షల రూపాయల ప్రజా ధనం వృథా!

## కార్యదర్శి పనితీరు పై సర్వత్రా విమర్శలు...

*తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 03(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలోని హస్నాబాద్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామసభ రసాభాసగా మారింది.2024 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టిన పలు రకాల పనుల్లో లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైనట్లుగా వెలుగులోకి వచ్చింది.నర్సరీ నిర్వహణ,మొక్కల పెంపకం,చెరువు మట్టి తోలకం,రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటడం వంటి పనుల కోసం ఉపాధి హామీ పథకం ద్వారా ఖర్చు చేసిన ప్రజాధనం వృథా అయినట్లు



తేటతెల్లమైంది.నర్సరీలో పెంచిన సుమారు 7 వేల మొక్కలకు ఒక్క మొక్క కూడా నర్సరీలో లేవు.లేని మొక్కలకు పేమెంట్ సైతం చేసినట్లు తేల్చారు.కూలీల సంతకాలు లేకుండా పేమెంట్ చేయడం,పని చేయకుండా సంతకాలు చేసి పేమెంట్ చేయడం వంటి అక్రమాలను రిసోర్స్ పర్సన్ లు గుర్తించారు.వనసేవకుడుగా పనిచేసిన సైదులు అనే వ్యక్తికి రావాల్సిన నాలుగు నెలల వేతనంలో ఇంకా 15 వేల రూపాయలు రావాల్సిందిగా సభలో ఆవేదన వ్యక్తం చేశాడు.

**రికార్డుల నిర్వహణలో కార్యదర్శి విఫలం..**

హాస్నాబాద్ గ్రామపంచాయితీ సర్పంచ్ కొవ్వూరి పద్మ అధ్యక్షతన ప్రారంభమైన సామాజిక తనిఖీ గ్రామసభలో తనిఖీ రిసోర్స్ పర్సన్ లు ఒక్కొక్క అంశాన్ని సభలో చదివి వినిపించే సమయంలో గ్రామస్తులు పలు అనుమానాలను,ప్రశ్నలను లేవనెత్తారు.గ్రామసభ ముగిసేవరకు చర్చ వాడివేడిగా జరిగింది.ఉపాధి హామీ పథకం తాలుకు రికార్డుల నిర్వహణలో పంచాయితీ కార్యదర్శి ఉష విఫలమైంది.ఏ ఒక్క రికార్డును నవీకరణ చేయలేదు.కనీసం వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయలేదని రిసోర్స్ పర్సన్ లు గుర్తించారు.విధి నిర్వహణలో కార్యదర్శి నిరక్ష ్యం కళ్లకి కట్టినట్లు కనబడుతుంది.డిమాండ్,జాబ్ కార్డు రిజిష్టర్,ఫిర్యాదు రిజిష్టర్,పనుల తాలుకు రికార్డులలో ఎలాంటి వివరాలు నమోదు చేయలేదు.సర్వైవల్ రిజిష్టర్ లేదు.రోజ్ గార్ దివాస్ నిర్వహణ లేదు. పంచాయితీ కార్యాలయం ఆవరణలో పౌర సేవా పత్రం(సిటిజన్ చార్ట్),సమాచార శాఖ చట్టం 2005 ప్రదర్శన చార్ట్ అతికించలేదు.అదే విధంగా పనుల కేటాయింపు వివరాలు,ఫిర్యాదు బాక్స్ కూడా నిర్వహించలేదు.నగదు లావాదేవీల క్యాష్ బుక్ నవీకరణ చేయలేదు.ముత్యాలమ్మ చెరువు, బక్రెంకల చెరువులో మట్టి తోలకాలకి సంబంధించిన ఎంఐ ట్యాంక్ రికార్డ్ లో ట్రిప్పుల వివరాలు నమోదు చేయలేదు.ఇందుకు గాను సుమారుగా 7 లక్షల 70 వేల వరకు ఆధారాలు లేకుండానే పేమెంట్ చేశారు.ఈ అంశాల పై గ్రామస్తులు సమక్షంలో రిసోర్స్ పర్సన్ లు కార్యదర్శి ఉషను వివరణ కోరగా ఫీల్డ్ అసిస్టెంట్ సహకరించలేదని నిరక్ష ్యంగా సమాధానం ఇచ్చారు.దీంతో కార్యదర్శి నిరక్ష ్యం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నర్మద,ఈసి అరుంధతి,టిఏ మనోహర్,రిసోర్స్ పర్సన్ లు వెంకటేష్,ప్రసన్న,శారద,గ్రామస్తులు మాగి వెంకన్న, మోటపోతుల శ్రీనివాసరావు,సత్తిబాబు,యాతాకుల నాగేశ్వరావు తదితరులు



## అక్రమంగా నిల్వ ఉంచిన కలప పట్టివేత

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

భద్రాచలం అటవీ రేంజ్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం చిన్న కమలాపురం పెద్ద కమలాపురం గ్రామాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను ఫారెస్ట్ శాఖ అధికారులు మంగళవారం దాడి చేసి పట్టుకున్నారు ఎఫ్ డి ఓ సుజాత ఆదేశాలతో దుమ్ముగూడెం ఎఫ్ఆర్ఓ కమల తన సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో మూడు కలప కోత మిషన్లు సుమారు మూడున్నర లక్షల రూపాయలు విలువచేసే టేకు దిమ్మలు టేకు చెక్కలను స్వాధీన పరుచుకొని భద్రాచలం డిపోకు తరలించారు ఈ దాడుల్లో దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు

*దుమ్ముగూడెం . ప్రభాతవార్త*

దుమ్ముగూడెం మండల పరిధిలోని నడికుడి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న కాళికాదేవి గుడి సమీపంలో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న ఇద్దరు యువకులను బొలెరో వాహనం టీ కొట్టింది దీంతో ఆ ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలయ్యాయి గంగోలు గ్రామ వద్ద డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్న తెల్లం విద్యాసాగర్ మడకం అక్షయ్ అనే యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఈ ప్రమాదం సంబవించింది దీంతో వారిద్దరూ ద్విచక్ర వాహనం పై నుండి కిందకి పడిపోగా తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రులను 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు





## దొంగిలించిన వస్తువులను కొన్న నేరానికి వ్యక్తికి జైలు శిక్ష

*భద్రాచలం క్రైమ్,ప్రభాత వార్త :*

దొంగలించిన వస్తువులు కొన్న నేరం కింద వ్యక్తికి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ అఫ్ మెజిస్ట్రేట్ భద్రాచలం న్యాయమూర్తి శివ నాయక్ జైలు శిక్ష, జరిమానా విధించారు. వివరాలలోకి వెళితే... భద్రాచలం పట్టణంలోని ఐటిడి రోడ్ లో గల గురజాపు ఆదినారాయణ కుమారుడు రవి అనే వ్యక్తి దొంగలించిన వస్తువులను కొనుగోలు చేసినట్లు నేరం రుజువు కావడంతో భద్రాచలం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శివ నాయక్ ముద్దాయికి ఆరు నెలల జైలు శిక్ష, రూ. 500లు జరిమానాగా తీర్పుని వెలువరించారు. ఈ కేసు నెంబరు సిసి 980 ఆఫ్ 2021 గా భద్రాచలం పోలీస్ స్టేషన్ తరఫున నడుస్తూ వచ్చింది.ఈ కేసులో ప్రస్తుతం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కే.శ్రీనివాస్,కోర్టు కానిస్టేబుల్ నరసింహారావు ఉన్నారు. కేసు నందు ఫిర్యాదుదారునిగా భద్రాచలం వైయస్సార్ నగర్ కాలనీ నివాసి ముత్యాల కళ్యాణ బాబు ఆగస్టు 7వ తేదీ2021 న ఫిర్యాదు చేశారు.

## నేలకొండపల్లిలో కేంద్ర జీఎస్టి అధికారులు ఆకస్మిక తనిఖీలు

**ఐటీ, సీటీవో దాడులంటూ సోషల్ మీడియాలో**

**వైరల్ ఉలిక్కిపడిన వ్యాపారులు దుకాణాలు మూసివేత**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారంకేంద్ర జీఎస్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంకు చెందిన ఓ వ్యాపారి దుకాణంలో హైదరాబాద్ నుంచి వచ్చిన కేంద్ర ప్రత్యేక జీఎస్టి అధికారులు తనిఖీలు చేపట్టారు. సదరు వ్యాపారికి ఇంతకు ముందే నోటీసులు జారీ చేశారు. అయినా అందించలేదు. దీంతో జీఎస్టీ అధికారుల ప్రత్యేక బృందం సదరు వ్యాపారి దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. సదరు వ్యాపారికి చెందిన ఐరన్, సిమెంట్ వ్యాపారాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. క్రయ, విక్రయాలకు సంబంధించి బిల్లులను వారు తనిఖీ చేశారు. జీఎస్టి చెల్లింపులను పరిశీలించారు. రికార్డుల ప్రకారం స్టాక్ ఉందా లేదా అని గోడౌన్ వద్దకు వెళ్లి తనిఖీ చేశారు. జీఎస్టి అధికారులు తనిఖీలు చేస్తున్న విషయంనుతెలుసుకున్న పలువురు వ్యాపారులు తమ దుకాణాలను మూసివేశారు. ఇది ఇలా ఉండగా, నేలకొండపల్లి లో వ్యాపారుల ఇళ్ల పై ఐటీ, సీటీవో ఇతర సంస్థల దాడులు అంటూ సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీంతో ఒక్కసారిగా పట్టణంలో వ్యాపారులు ఉలిక్కిపడ్డారు. ఏమి జరుగుతుందో తెలుసుకోవాలంటూ కొందరు వ్యాపారులు సదరు వ్యాపారి దుకాణం ముందు గుమ్మిగూడి గుసగుస లాడారు.




## సిపిఎం సీనియర్ నాయకులు నర్సయ్య మృతి

*తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*

తల్లాడ మండల సిపిఎం పార్టీ ఉద్యమ నాయకుల్లో ఒకరైన చల్లా నర్సయ్య (92) మంగళవారం మృతిచెందారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సిపిఎం పార్టీలో చురుకైన పాత్ర పోషించి, తల్లాడలో ఒకప్పుడు పార్టీని బలోపేతం చేసిన వారిలో ఒకరు. ఈ సందర్భంగా ఆయన పార్థీవదేహంపై సిపిఎం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. నర్సయ్య నలుగురు కుమారులు ఉన్నారు.



**పలువురు సంతాపం...**

నర్సయ్య మరణ వార్త తెలియగానే తమ్మిశెట్టి శ్రీనివాసరావు, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, గాలి వెంకటాద్రి, పెరిక నాగేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షుడు చల్లా నాగులు, సిపిఐ మండల కార్యదర్శి పోట్రు రమేష్ తదితరులు నివాళులర్పించారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన కలప పట్టివేత

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

భద్రాచలం అటవీ రేంజ్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం చిన్న కమలాపురం పెద్ద కమలాపురం గ్రామాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను ఫారెస్ట్ శాఖ అధికారులు మంగళవారం దాడి చేసి పట్టుకున్నారు ఎఫ్ డి ఓ సుజాత ఆదేశాలతో దుమ్ముగూడెం ఎఫ్ఆర్ఓ కమల తన సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో మూడు కలప కోత మిషన్లు సుమారు మూడున్నర లక్షల రూపాయలు విలువచేసే టేకు దిమ్మలు టేకు చెక్కలను స్వాధీన పరుచుకొని భద్రాచలం డిపోకు తరలించారు ఈ దాడుల్లో దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అక్రమ పశువుల రవాణాదారులపై కేసు నమోదు

*అశ్వాపురం,ప్రభాతవార్త, ఫిబ్రవరి 03*

మంగళవారం తెల్లవారుజామున మణుగూరు నుంచి వి ఎం బంజరుకు టాటా ట్రాలీటిఎస్ 25 టి 2968నందు బంధించి తీసుకు వెళుతున్న ఏడు పశువులను అశ్వాపురం సి ఐ జి అశోక్ రెడ్డి రక్షి ంచారు.వీటిని త్వరితగతిన పాల్వంచలోని గోశాలకు తరలించారు.ఇట్టి సంఘటనకు సంబంధించి పశువులను అక్రమంగా బంధించి రవాణా చేస్తున్న మణుగూరుకు చెందిన మహమ్మద్ హైమద్, ఎండి యాకూబ్ పాషా, కల్లూరు కు చెందిన షేక్ అజ్మత్ పై కేసు నమోదు చేశామని ఎవరైనా పశువుల అక్రమ రవాణా చేసినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని, ఎవరికైనా పశువుల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే అశ్వాపురం ఎస్ హెచ్ వో నంబరు 8712682093 కి సమాచారం అందించాలని సీఐ అశోక్ రెడ్డి తెలిపారు.



## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వినతి

### 12వ తేదీ సార్వత్రిక సమ్మెకు మద్దతు

కారేపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

పాలక ప్రభుత్వాలు కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి సురేష్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు.నాలుగు లేబర్ కోడ్ల నిబంధనలను రద్దు చేయడంతో పాటు ఆశా వర్కర్లకు కార్మిక సంఘ



హక్కులను గుర్తించాలన్నారు.ఆశా వర్కర్లను స్వచ్ఛంద సేవకులుగా కాకుండా రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించి 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను అమలు చేయాలన్నారు. స్కీమ్ కార్మికుల కోసం పే కమీషన్ను నియమించాలనిరెగ్యులర్ చేసే వరకు నెలకు రూ.26,000/లు స్థిర కనీస వేతనం రూ.10,000/లు పెన్షన్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.పని గంటలను ఎనిమిది గంటలకు పరిమితం చేయాలని పనిభారాన్ని తగ్గించాలని తెలిపారు.ఆశా వర్కర్లకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.ఆశా వర్కర్లను (ఎన్హెచ్ఎ ఎం) ని శాశ్వత ఆరోగ్య కార్యక్రమం పథకంగా నిర్ణయించాలి. దేశవ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులు అమలులోకి తేవాలన్నారు.వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 20 రోజుల క్యాజువల్ సెలవులువేతనంతో కూడిన మెడికల్ సెలవులను నిర్ణయించాల అన్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ప్రకటించే వరకు పదవీ విరమణ ఉండరాదనిసీనియారిటీ ప్రాతిపదికన ఆశా వర్కర్లను ఎ.ఎన్. ఎం పోస్టుల్లో పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే నాగలక్ష్మి ్మ రాధానాగమ్మ శాంత ఉమా పద్మా వైరాధ కమల కళ్యాణి కుమారి సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## కోటిలింగాల మహాశివరాత్రి జాతరపై ముందస్తు సమీజాతర ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్ అధికారులు

కారేపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ కోటిలింగాలలో నిర్వహించబడే జాతర ఏర్పాట్లు గురించి మంగళవారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ అధ్యక్షతన సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులకు కూడా ఎంతో ప్రాధాన్యత కలిగిందన్నారు ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఈ జాతరకు హాజరై శివ దర్శనం చేసుకుంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో జాతర సమయంలో ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరంఅన్నారు. సమీక్షలో భాగంగా భక్తులకు తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ, రహదారి ఏర్పాట్లు, విద్యుత్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా జాతర సమయంలో రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై స్పష్టమైన సూచనలు పరిశీలించారు.అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కాపాడటం, అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచడం, భక్తులకు ఇబ్బందులు కలగకుండా స్వచ్ఛంద సేవకుల సహకారం తీసుకోవడం వంటి అంశాలపై కూడా నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామ పెద్దలు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం గ్రామస్తుల సమన్వయంతో కోటిలింగాల జాతర విజయవంతంగా నిర్వహించబడుతుందనే విశ్వాసం అందరిలో వ్యక్తమైంది.ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు , సర్కిల్ ఇన్స్పెక్టర్ నునావాత్ సాగర్ , సబ్ ఇన్స్పెక్టర్ బైరి గోపి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఖురాన్ నేర్చుకున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

### విద్యను అభ్యసిస్తూనే ఖురాన్ నేర్చుకోవడం అభినందనీయండి

### ఎండబ్ల్యూఓ మహమ్మద్ ముజాహిద్

కారేపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

చిన్న వయసులోనే విద్యను అభ్యసిస్తూనే ఖురాన్ పూర్తి చేయడం అభినందనీయమని డి ఎండబ్ల్యూఓ మహమ్మద్ ముజాహిద్ అన్నారు మండల కేంద్రంలో కారేపల్లి గల తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో ఖురాన్ పఠనం పూర్తి చేసిన (ఖతం అల్ఖురాన్/హిఫ్ట్) విద్యార్థులను మంగళవారం ఘనంగా సన్మానించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ



శాఖ అధికారి(డీఎండబ్ల్యూఓ) మహమ్మద్ ముజాహిద్ ముఖ్య అతిథిగా హాజరై పవిత్ర ఖురాన్ పారాయణాన్ని పూర్తిచేసిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి వారి కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే ఖురాన్ నేర్చుకున్న విద్యార్థులను అభినందించడం ద్వారా వారిలో ఆధ్యాత్మికతను, క్రమశిక్షణను పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు.విద్యార్థులు ఆధునిక విద్యను అభ్యసిస్తూనే ఖురాన్ కంఠస్థం చేయడం అభినందనీయమన్నారు. ఖురాన్ పూర్తి చేయడం అనేది విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పరిగణించబడుతుందన్నారు. అంతకుముందు విద్యార్థులు ప్రాజెక్ట్ వర్క్ లో భాగంగా తయారు చేసి ప్రదర్శించిన ఆవిష్కరణలను ఆయన వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.సావిత్రి, అరబ్ ఉపాధ్యాయురాలు మీరా సుల్తానా, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాణి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు

కారేపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

సింగరేణి మండలంరావోజి తండ గ్రామపంచాయతీలో రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటి సమస్య లేకుండా ముందస్తు



చర్యలు పెట్టారు. ఇటీవల మిషన్ భగీరథ నీటి సరఫరా లో అంతరాయం కలగడంతో స్థానిక గ్రామాల ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొన్నారు. నీటి ఎద్దడి రాకుండా భాగంగా చేతిపంపు బోర్లు రావోజి తండ గ్రామంలో 2 ర, మల్లన్న గూడెంలో రెండు మెటీరియల్ తీసుకొని వచ్చి మంగళవారం పూర్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో అన్ని కుటుంబాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇళ్లలో నీటిని వృథా చేయవద్దని అవసరాల కనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి బాలు, పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్, బోరు, మెకానిక్ మోహన్ గ్రామ పెద్దలు నగేష్, గ్రామపంచాయతీ సిబ్బంది రాజు శ్రీను పాల్గొన్నారు.

## వరి, మొక్కజొన్న రైతులకుతెగుళ్ళ నివారణ పై అవగాహన

నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

రాజేశ్వరపురం గ్రామం నందు మొక్కజొన్న, వరి నేరుగా వెదజల్లే పద్ధతిలో సాగు చేస్తున్న రైతులకు తెగుళ్ల నివారణ పై మంగళవారం కూసుమంచి ఏడీఏ యం.సతీష్, నేలకొండపల్లి మండల ఏవో యం.రాధ



అవగాహన కల్పించారు. గ్రామంలోని ఆయా పొలాలను వారు సందర్శించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యల గురించి రైతులకు వారు అవగాహన కల్పించారు. వరిలో అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్, నానో యూరియా గురించి వారు రైతులకు వివరించి చెప్పారు. సుడో మోనాస్ ఉపయోగాల గురించి రైతులకు చెప్పారు.అలాగే, గ్రామం లోని ఎరువుల దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండ లంలోని వివిధ గ్రామాల ఏఈవోలు, రాజేశ్వరపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ ల ప్రచార బ్రోచర్ విడుదల

నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

202627 విద్యా సంవత్సరానికి సంబంధించి నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నందు అడ్మిషన్ ల కోసం మంగళవారం ముందస్తు ప్రచారం చేపట్టారు. దీంట్లో భాగంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి



పరంజ్యోతి ఆధ్వర్యంలో అధ్యాపకులు కళాశాల లో ఉన్న వసతులు, సౌకర్యాలుగురించి తెలిపే బ్రోచర్లను విడుదల చేశారు. అలాగే, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కనే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను వారు సందర్శించి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశిష్టతను గురించి విద్యార్థులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వెంకటేశ్వర రెడ్డి, ఇతర అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్

నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో రాయిగూడెం గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నూతనంగా మంజూరైన సీసీ రోడ్లు నిర్మాణ పనులకు మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ బోయిన వేణు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. గ్రామానికి సిసి రోడ్లు మంజూరు చేయించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయగూడెం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ప్రేమ కుమార్, సెక్రెటరీ హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు నంబూరి రామారావు, బైరు లక్షీ ్మనారాయణ, కాళంగి వెంకన్న, బోయిన కృష్ణయ్య, తీగ రామయ్య, బోయిన బ్రహ్మం, శీతల వెంకటేశ్వర్లు,కాళంగి వీరబాబు, మేకల మాధవి, ఎన్నబోయిన నాగరాజు, లక్క నాగరాజు, వెన్నబోయిన నాగరాజు, యేసు రత్నం, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

లక్ష్మీ ్మదేవిపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

బంగ్లాస్ ఏరియా లో గత 25 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్, క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు అరకోర మస్టర్లతో, చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి నెలకు కనీసం 26 మాస్టర్లు వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని కొత్త వారిని తీసుకువద్దని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంగ్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు డిమాండ్ చేసినారు. వారికి మెరుగైన వైద్యం,సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రతినెలా ఏడో తారీఖున జీతాలు చెల్లించాలని కోరినార. ఈ కార్యక్రమంలో



నాయకులు కొత్తగూడెం కార్పొరేట్ సెక్రెటరీ ఎడ్ల రాకేష్ , సామంతల విజయ్, నాగరాజు, వెంకటేష్, సరోజ, రోజా, కోటేశ్వరి, దేవి, శిరీష, మంజుల, అస్లీ, రాజు,తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుంచి మూడు రోజుల ఐడిఈ బూట్ క్యాంప్

**- కళాశాల చైర్మన్ తలశిల భరత్**

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

పీఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఈ నెల 4వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంట్రప్రెన్యూర్షిప్ బూట్ క్యాంప్ పాల్వంచలోని అనుబోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల లో ప్రారంభం ప్రారంభమవుతున్నట్లు కళాశాల చైర్మన్ తలశిల భరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల విద్యా, సాక్షరత విభాగం, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ), విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్ (ఎంఐసి) సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు, బూట్ క్యాంప్కు వాధ్వానీ ఫౌండేషన్ అకాడమిక్ మద్దతు



అందిస్తోందనీ అన్నారు. ఈ బూట్ క్యాంప్ ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ్యులలో ఆవిష్కరణ ఆధారిత బోధనా విధానాలు, వ్యాపార దృక్పథం మరింత బలోపేతం కానున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి మరియు ఇతర ప్రాంతాలలో పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నార తెలిపారు. జిల్లాలో ఏకైక మహిళల ఇంజనీరింగ్ కళాశాల అయిన అనుబోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్సు, ఏఐసిటీఈ అనుమతితో ఐడిఈ బూట్ క్యాంప్ నిర్వహించే ఏకైక కళాశాలగా ఎంపిక కావడం విశేషంగా నిలుస్తోందని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో డిజైన్ థింకింగ్, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలపై ఇంటరాక్టివ్ సెషన్లు, హ్యాండ్స్ ఆన్ కార్యక్రమాలు వర్క్షాపులు నిర్వహించచున్నామని చెప్పారు.

# ఘనంగా అసెంబ్లీ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గం స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం స్థానిక ప్రకాష్ స్టేడియం గ్రౌండ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈఓ, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్షి ్మ, డివైఎస్ఓ పరంధామ రెడ్డి హాజరయ్యారు. ఈ



కార్యక్రమంలో లక్ష్మీ ్మదేవిపల్లి ఎంఈఓ కృష్ణయ్య, చుంచుపల్లి ఎంఈఓ బాలాజీ, సుజాతనగర్ ఎంఈఓ లీల, కొత్తగూడెం ఎంఈఓ మధురవాణి, వివిధ క్లస్టర్ ఇన్చార్జీలు పాల్గొన్నారు. ఎస్జిఎఫ్ సెక్రటరీ నరేష్, డివైఎస్ఓ ఆఫీస్ సిబ్బంది పులి లక్ష ్మయ్య ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలను సక్రమంగా నిర్వహించారు. ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నందు మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు అసెంబ్లీ స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి (డిస్ట్రిక్ట్ లెవల్) క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# లండన్ ట్రినిటీ కాలేజీలో భద్రాద్రి "శృతిలయ" విద్యార్థుల ఘనవిజయం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

శృతిలయ స్కూల్ అఫ్ మ్యూజిక్ 16వ బ్యాచ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటారు. ప్రపంచ ప్రతిష్టత్మక మైన ట్రినిటీ కాలేజ్ లండన్ నుండి విడుదలైన వెస్టర్న్ సంగీత వివిధ గ్రేడ్స్ వ్రాత పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో పాటు 100 శాతం పాస్ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు 3 వ తేదీన సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ అండ్ డైరెక్టర్ కే. ఏలియా,




గౌరవ సలహాదారులు ఎం. సత్యనారాయణ రాజు పిల్లలకు, తల్లిదండ్రులకు అభినందనలను తెలియజేశారు.

# పడమట నర్సాపురంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3:

మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయితీ సర్పంచ్ సంఘం లక్షీ ్మ కుమారి, ఉపాధి హామీ పథకం ఏపీఓ రామారావు, గ్రామ కార్యదర్శి హారికతో కలసి మంగళవారం ఉపాధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఓ రామారావు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ పథకం నిబంధనల ప్రకారం ప్రతి ఇద్దరు కూలీలు 4 మీటర్లు పొడవు, 4మీటర్లు వెడల్పు పనిచేస్తే ఒక్కొక్కరికి 307 రూపాయలు వేతనం ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. లేదా రోజుకు 8 గంటలు పనిచేయడం ద్వారా పై వేతనం పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు పని ప్రారంభంలో, పని ముగిసే సమయంలో అందరి హాజరు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం నర్సాపురం పంచాయతీలో 7 గ్రూపులు, మూడు ప్రాంతాలలో మొత్తం 92



మంది పనిచేస్తున్నారని అన్నారు. గ్రూపుల హాజరు నమోదుకు నూతన మేట్ లను నియమించనున్నట్లు తెలిపారు. పనికి కావలసిన పలుగు, పారలు గ్రామాలకు సరఫరా చేయడం జరిగిందని, త్వరలోనే వాటిని పంపిణీ చేస్తామని అన్నారు. గ్రామంలో ఉపాధి హామీ జాబ్ కార్డ్ కలిగివున్న ప్రతి ఒక్కరూ పనిలో పాల్గొని ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని కోరారు. కార్యక్రమంలో ఇసి సైదులు, టిఏ నాగమణి, ఎఫ్ఏ రవి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# యుఆర్ఎస్ విద్యార్థులకు రాత సామాగ్రి అందజేత

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



కొత్తగూడెం మాజీ మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఎంపిక చేసిన అవసరత ఉన్న విద్యార్థులకు రాత సామాగ్రి పలకలు, బలపాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. వాటిని ఉపయోగిస్తూ రాత నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలన్నారు. చదివే బ్రతుకులను మార్చుతుంది కావున క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. చదివే అన్నింటిలో గొప్ప సంపదంటూ వివరించారు.

# సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు

**- ప్రారంభించిన ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్**

కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్ పిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులలో భాగముగా మంగళవారం నుండి 6 వ తేదీ వరకు కొత్తగూడెం ఎస్ పిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించే 53 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్ అండ్ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షి ంచాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం ట్రాఫిక్ యస్.ఐ ప్రవీణ్ కుమార్ మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, డ్రైవర్ హ్యాండ్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియమాల గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ తో పాటు డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో పట్టాదారు పాసుబుక్ కలిగిన ప్రతి రైతు, ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేయించుకోవాలి

**- సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర**

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలో ముష్టికుంట్ల రైతు వేదిక నందు రైతు నమోదు(ఫార్మర్ రిజిస్ట్రీ) కార్యక్రమం గురించి రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆధార్ తో ప్రతి పౌరుడికి విశిష్ట సంఖ్య ఇచ్చినట్టే ప్రతి రైతుకు ఒక విశిష్ట సంఖ్య(11 అంకెల సంఖ్య) ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్రం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఫార్మర్ రిజిస్ట్రీ లో పేరు నమోదు తప్పని సరి చేస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది.ప్రతి రైతు తన విశిష్ట సంఖ్య (ఫార్మర్ ఐడి) పొందడానికి పట్టాదారు పాస్బుక్, ఆధార్ కార్డు ఆధార్ లింక్ అయినటువంటి ఫోన్ నెంబర్ తో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం అవుతుంది.పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధాన మంత్రి ఫసల్ భీమా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన,



జాతీయ ఆహార భద్రత మిషన్ లాంటి పథకాలు రైతులకు అందాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరి. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం తో సంబంధం లేదు.ఈ కార్యక్రమంలో మండలం వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీలో... గెలుపే లక్ష్యంగా విక్రమార్క వ్యూహం

- జాబితా కూర్పులో పాత కాపులకు దక్కని స్థానం
- హస్తంను వీడి కారుతో దోస్తీ కట్టిన సిపిఐ
- 16వ వార్డులో టీడీపీ రెబల్‌కు బిఆర్ఎస్ మద్దతు
- చివరి గంటలో మారిన వ్యూహాలు
- పెద్ద ఎత్తున ఉపసంహరణలు

**మధిర ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**

గడచిన ఏ ఎన్నికల్లో వ్యూహాత్మకమైన ఎత్తుగడలకు అవకాశం ఇవ్వని భట్టి విక్రమార్క గెలుపు తో పాటు భవిష్యత్ పార్టీ నిర్మాణం లక్ష ్యంగా తనదైన మార్కుతో అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. హేమాహేమీలు పాత కాపులకు టికెట్ల కేటాయింపులు స్థానం ఇవ్వకుండా తనదైన మార్పుతో కూడిన మార్కును చూపారు. మిత్రపక్షాలుగా ఉన్న తెలుగుదేశం సిపిఐ పార్టీలతో సీట్ల అవగాహన విషయంలో కూడా ఆచితూచి వ్యవహరించిన తీరు రాజకీయ పార్టీల లోని మేధావులకు ఆశ్చర్యాన్ని కలిగించింది. కేవలం మున్సిపాలిటీ పాలకవర్గం కోసం ఇంత కసరత్తు అవసరమా అన్న రాజకీయ మేధావుల విమర్శలకు తాను ఎంపిక చేసిన కూర్పు తో తాను ఎవరికి పట్టం కట్టాలనుకున్నాడో చెపుతూనే పార్టీకి విశ్వాసులుగా భవిష్యత్తు ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీకి ప్రచార సారదులుగా నిలిచేందుకు ఈ అభ్యర్థుల కూర్పు దోహదపడిందనే విధంగా చెప్పకనే చెప్పే విధంగా చేయడం గమనించాల్సిన అంశం.ప్రత్యేకంగా గెలుపు సాధించగలిగే సత్తా ఉన్న అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ఆయా వార్డుల్లో బృందాలుగా ఏర్పాటు చేసిన నాయకులతో సర్వే ల నివేదికల ఆధారంగా జాబితా పూర్తి చేయడం గమనించాల్సిన అంశం. టిక్కెట్లు దక్కని వారికి పార్టీకి వారు చేసిన సేవలకు సముచిత గుర్తింపు కల్పిస్తానని ఇచ్చిన భరోసా అసంతృప్తులకు ఊరటగా నిలిచిందని చెప్పవచ్చు. ఇదిలా ఉండగామున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ మంగళవారం ముగిసింది. 22 వార్డులలో 165 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా చివరి రోజు ఆయా పార్టీలు బీఫాములను అందజేయడంతో మిగిలిన అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ 19 మంది అభ్యర్థులను బరిలోకి దింపగా, మిత్రపక్షం తెలుగుదేశంకు మూడు సీట్లు కేటాయించింది. మరో మిత్రపక్షం సిపిఐ తో చివరి వరకు ఊగిసలాడిన అవగాహన అంశం బెడిసి కొట్టడంతో ప్రత్యామ్నాయ పరిస్థితిలో సిపిఐ కి వారు ఆశించిన మడుపల్లి లోని ఏడవ వార్డు ను కేటాయించేందుకు, కో ఆప్షన్ సభ్యులుగా ప్రాధాన్యతనిస్తామని బిఆర్ఎస్ ముందుకు రావడంతో అనూహ్య పరిణామాల మధ్య మంగళవారం మధ్యాహ్నం సిపిఐ పార్టీ దాఖలు చేసిన ఏడు వార్డుల్లో నామినేషన్ ఉపసంహరించుకొని టిఆర్ఎస్ తో దోస్తీకు కట్టింది. అలాగే 16వ వార్డులో తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావుకు మద్దతుగా అ వార్డులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న వంకాయలపాటి నాగేశ్వరరావు నామినేషన్ను ఉపసంహరించుకున్నారు. దీంతో టిఆర్ఎస్ పార్టీ రెండు వామపక్ష పార్టీలతో పాటు పాక్షి కంగా టిడిపి తో జతకట్టి బరిలో నిలిచింది. సిపిఎం పార్టీ మూడు స్థానాల్లో సిపిఐ ఒక స్థానంలో టిడిపి రెబెల్ కు ఒక స్థానంలో మద్దతునిచ్చి మిగిలిన 17 స్థానాల్లో కారు పార్టీ పోటీ చేస్తుంది. గడిచిన వారం రోజులుగా టికెట్ల కేటాయింపు సీట్ల పొత్తు అవగాహనల అంశంపై కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన విధానంపై సిపిఐ పార్టీ తీవ్ర అసంతృప్తిని నిరసన వ్యక్తం చేసింది. మిత్ర ధర్మాన్ని కొనసాగిస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్ పార్టీ దానిని విస్మరించి తమ పట్ల వ్యవహరించిన తీరు ఆక్షేపనీయమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా టిడిపి పార్టీకి సంబంధించి పొత్తుల అవగాహన అంశాలు ఖరారులో భాగంగా జరిగిన చర్చల్లో పలుమార్లు సందిగ్ధత నెలకొన్న నేపథ్యంలో ఆ పార్టీకి బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న కమ్మ సామాజిక వర్గం పొత్తు ప్రక్రియను తప్పుపడుతూ రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి డిప్యూటీ సీఎం గెలుపుకు పాటుపడుతున్న తమకు సముచిత గౌరవాన్ని ఇవ్వకపోవడం పట్ల ఆవేదనను ప్రత్యక్షంగానే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కాగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తెలంగాణ ఎన్నికల్లో పూర్తి చేయని పరిస్థితి ఉండడంతో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా చేస్తున్న పోటీలలో బి ఫామ్ ఇచ్చేందుకు టిడిపి అధిష్టానం అంగీకరించలేదు. దీంతో స్వతంత్ర అభ్యర్థులుగానే పూర్తి చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గెలిచే స్థానాల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ కోరడం తో చివరకు మూడు స్థానాలకు అంగీకరించి తెలుగుదేశం పార్టీ మున్సిపల్ పోరులో నిలిచింది. కాంగ్రెస్ పొత్తులో భాగంగా కేటాయించిన 16వ వార్డులో తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి బాబు కు టికెట్ కేటాయించగా, పార్టీకి ఆయువుపట్టుగా అన్ని విధాలుగా సహకరిస్తూ పట్టణ బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లాది హనుమంతరావు తాను 16 లో పోటీ చేస్తానని కొంతకాలం నుండే చెబుతుండడం గమనించవలసిన అంశం. ఇందుకు భిన్నంగా పరిస్థితులు తలెత్తడంతో అనివార్య పరిస్థితిలో తాను నామినేషన్ దాఖలు చేసిన మరో వార్డులో ఉపసంహరించుకొని 16 వార్డులో రెబల్ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీలో ఉండడం జరిగింది. మున్సిపల్ ఎన్నికల కోలాహలం ప్రారంభమైన నాటి నుండి రాజకీయ ఎత్తుగడలతో కొనసాగుతూ వస్తున్న రాజకీయ వ్యూహాలు చివరి రోజు అనూహ్యంగా రసవత్తరంగా మారాయి. బరిలో నిలిచిన అభ్యర్థులకు రాజకీయ పార్టీల ఎన్నికల గుర్తులు కేటాయించగా స్వతంత్ర అభ్యర్థులకు కమిషన్ నిర్దేశించిన గుర్తులను అధికారులు కేటాయించారు. గుర్తుల కేటాయింపు జరగడంతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాలని గెలుపు లక్ష్యంగా అభ్యర్థులు విస్తృత ప్రచారాన్ని నిర్వహించేందుకు అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ బిజెపి తెలుగుదేశం వామపక్ష పార్టీల నాయకులు శ్రేణులు సిద్ధమయ్యారు. ఈనెల 11న పోలింగ్ జరగనుండగా తొమ్మిదో తేదీ వరకు ప్రచారాన్ని చేసుకునే అవకాశం ఉంది. 13వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## రెబల్ అభ్యర్థిగా టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు

**- తెలుగుదేశం పార్టీలో వెల్లడైన సమన్వయ లోపం**

**మధిర ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**

మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల మధ్య పొత్తులు అవగాహనలు ఆసక్తిగా నిలిచాయి.కాంగ్రెస్ పార్టీతో జత కట్టిన తెలుగుదేశం పార్టీ కి మూడు స్థానాలు కేటాయించారు. దీనిలో 16వ వార్డులో పార్టీ పట్టణ అధ్యక్షునిగా జిల్లా పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న మల్లాది హనుమంతరావు నామినేషన్ దాఖలు చేశారు. ఇదే వార్డులో రిజర్వేషన్ల తో స్థానాన్ని కోల్పోయిన మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి బాబు ఇదే వార్డులో పోటీకి దిగడంతో ఆ పార్టీ లో ఆధిపత్య ధోరణులు సమన్వయ లోపం ఉపసంహరణ చివరి నిమిషం వరకు కొనసాగాయి. దీంతో పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఉన్న మల్లాది హనుమంతరావుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ కూటమి తమ అభ్యర్థిని విత్ డ్రా చేసి మద్దతు పలకడంతో రెబల్ అభ్యర్థిగా ఎన్నికల పోరులో నిలబడడం చర్చనీయాంశంగా మారింది. ఇదే వార్డులో తెలుగుదేశం పార్టీ మాజీ



కౌన్సిలర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ఉంది. ఈ వార్డులో బిజెపి అభ్యర్థి మినహా మరెవరు పోటీలో లేకపోవడంతో ప్రధాన పోరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల మధ్య వైరి పార్టీల మద్దతుతో కొనసాగనుండడం ఆసక్తిగా మారింది. ఇప్పటికే తమ పార్టీకి సముచిత గౌరవం దక్కలేదన్న భావనలో పార్టీ క్యాడర్ తో పాటు ప్రధాన కమ్మ సామాజిక వర్గం అసంతృప్తి వ్యక్తం చేస్తున్న క్రమంలో ఉన్న నాయకుల మధ్య సయోధ్య లేదన్న అంశం ఆ పార్టీ బలహీనతలను వెల్లడించేదిగా మారింది.




# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

- బరిలో నిలిచిన 70 మంది అభ్యర్థులు
- బిఆర్ఎస్ కూటమిలోకి సిపిఐ

**మధిర ఫిబ్రవరి3 ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం ముగిసింది. 22 వార్డులకు గాను 70 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 165 మంది అభ్యర్థులు 178 నామినేషన్లు దాఖలు చేయగా, ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ కూటమి బిఆర్ఎస్ కూటమి భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీలు తమ పార్టీల అభ్యర్థులకు బీఫారాలు అందించడంతో మిగిలిన అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ 19 వార్డుల్లో తెలుగుదేశం పార్టీ 3 వార్డులలో, టిఆర్ఎస్ పార్టీ 17 వార్డులు సిపిఎం మూడువార్డులు సిపిఐ 1, తెలుగుదేశం రెబల్ 1, బిజెపి 19, జనసేన 06 స్వతంత్రులు 06 గురు బరిలో నిలిచారు.

# నాణ్యతకు తూట్లు

- ముదిగొండ –లక్ష్మీపురం ఆర్ అండ్ బి రోడ్డు పనుల్లో నాణ్యత లోపం
- గుత్తేదారి ఇష్టారాజ్యం – చూసీచూడనట్టు ఆర్ అండ్ బి అధికారులు
- నీళ్లు పోస్తేనే కరిగిపోయిన మట్టి – వర్షం పడితే పరిస్థితి ఏమిటి అని సూటి ప్రశ్న?
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లక్ష్యాలకు విరుద్ధంగా సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు

**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ నుంచి లక్ష్మీ ్మపురం వరకు కొనసాగుతున్న ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనుల్లో తీవ్రమైన నాణ్యత లోపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. గుత్తేదారి కనీస ప్రమాణాలు పాటించకుండా తన ఇష్టమొచ్చిన విధంగా రోడ్డు నిర్మాణం



చేపడుతుండటంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు మధ్యలో ఏర్పాటు చేస్తున్న డివైడర్‌కు క్యూరింగ్ కోసం ట్యాంకర్‌తో నీళ్లు కొట్టిన సమయంలో, ఆ నీరు రోడ్డుపై ధారల రావడంతో రోడ్డుకు వాడిన మట్టి కొట్టుకుపోవడం కలకలం రేపుతుంది. వర్షం పడకముందే ఈ పరిస్థితి ఉంటే, వర్షాలు మొదలైతే రోడ్డు పరిస్థితి ఏమవుతుందన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.నాణ్యత లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నా చర్యలు లేవు గుత్తేదారి పనుల్లో అనేక నాణ్యత లోపాలు ఉన్నా ఆర్ అండ్ బి అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనుల పర్యవేక్షణ పూర్తిగా నిరక్ష్యంగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి.వేల కోట్ల నిధులతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి నాణ్యత గల రోడ్లు నిర్మించడమే మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లక్ష ్యమని ప్రజలు గుర్తుచేస్తున్నారు. అయితే ఆ లక్ష్యానికి విరుద్ధంగా, ఆయన పేరు అప్రతిష్టకు గురయ్యేలా గుత్తేదారి పనుల తీరు ఉందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాణ్యత లేని రోడ్డు నిర్మాణ పనులను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న బాధ్యులైన అధికారులపై విచారణ జరిపించాలని నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ ఖాతాలో చేరనున్న 25వ డివిజన్..

- కేకే ప్రవేశంతో మారిన రాజకీయ సమీకరణాలు
- తన గెలుపు నల్లేరు మీద నడికే అంటున్న కేకే

కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



తొలిసారి కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్న వేళ అనేక ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ కు కాంగ్రెస్ తరపున అనేకమంది ఆశావహులు ప్రయత్నించినప్పటికీ, ఈ జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి రామిరెడ్డి చొరవతో సీటు దక్కించుకోవడంలో కేకే శ్రీను ముందువరుసలో నిలిచారు. మంగళవారం జిల్లా అధ్యక్షురాలు చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న కేకే శ్రీను ప్రచారంలో దూసుకుపోతున్నారు. కేకే శ్రీనుకు టికెట్ దక్కడంతో ప్రత్యర్థుల గుండెల్లో గుబులు మొదలైందని గుసగుసలు వినబడుతున్నాయి. స్వతహాగా సింగరేణి ఉద్యోగస్తుడైన కేకే తనను నమ్ముకున్న వారికి సహాయ సహకారాలు అందించడంలో ముందుంటాడని ఆ ప్రాంత ప్రజలు వెల్లడించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ... 25 డివిజన్ ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించవలసిందిగా ప్రార్థించారు. తాను గెలిచిన తర్వాత అవినీతికి తావు లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని వాగ్దానం చేశారు. కాంగ్రెస్ పార్టీ, మంత్రి తనను నమ్మి బీఫామ్ ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి నమ్మకాన్ని నిలబెడతానని ఎట్టి పరిస్థితిలో 25 వార్డు కాంగ్రెస్ హస్తగతం చేసుకుంటుందని వెల్లడించారు.



### - కేకే ప్రవేశంతో మారిన రాజకీయ సమీకరణాలు

ఇన్ని రోజులు స్తబ్దుగా ఉన్న రాజకీయ సమీకరణాలు కేకే ప్రవేశంతో మారినట్లు తెలుస్తోంది 25వ డివిజన్ నుండి కేకే శ్రీను కాంగ్రెస్ పార్టీ బీఫారం అందుకున్నారు. 25 వ డివిజన్లో తిరుగులేని నాయకుడిగా ఉన్న కేకే కచ్చితంగా అఖండ మెజారిటీతో ఘనవిజయం సాధిస్తారని ప్రతి ఒక్కరు చెప్తున్నారు కేకే బరిలో ఉన్నట్లు తెలియడంతో ప్రత్యర్థులకు గుబులు మొదలైనట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

# తండ్రి బాటలోనే "ఆకాంక్ష" పయనం...

- 11వ డివిజన్ సిపిఐ అభ్యర్థిగా ప్రకటన
- చిన్న వయసులోనే రాజకీయ అరంగేట్రం
- సామాజిక సేవలోనే తనకు తృప్తి అంటున్న "ఆకాంక్ష"
- ప్రచారంలో దూసుకుపోతున్న ఎర్రజెండా



కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:







కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 11 వ డివిజన్ అభ్యర్థిగా పడాల ఆకాంక్ష సిపిఐ పార్టీ బీఫామ్ దక్కించుకున్నారు. 11వ డివిజన్లో నివాసం ఉంటున్న పడాల భవాని గారాలపట్టి ఈ ఆకాంక్ష. గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేసిన ఆకాంక్ష సివిల్స్ కి ప్రిపేర్ అవుతూ తన తండ్రి పిలుపుమేరకు రాజకీయ అరంగేట్రం చేశానని తెలిపారు. ఆ ప్రాంతంలో అనేక మందికి తన తండ్రి సహాయ సహకారాలు అందించారని అది తనకు స్పూర్తినిచ్చి రాజకీయాలకు వచ్చానని తెలిపారు. తన కుటుంబాన్ని నమ్మి స్థానిక శాసనసభ్యులు సాంబశివరావు టికెట్ కేటాయించడం సంతోషకరమని, అదేవిధంగా పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకొని సిపిఐ జెండాని 11వ డివిజన్లో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

సివిల్స్ లో ఉద్యోగం సంపాదించి ప్రజలకు సేవ చేయాలనేది నిన్నటి నా కల కానీ నేడు ప్రజా సేవలో చేయాలనేది తన ముందున్న ఎజెండా అని పేర్కొన్నారు. 11వ డివిజన్లో ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో తనకు వస్తున్న ఆదరణ చూసి గెలుపు ఎంతో దూరం లేదని ధీమా వ్యక్తం చేశారు. డివిజన్లో ఉన్న ప్రతి ఒక్కరూ సిపిఐ కంకి పొడవలు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రార్థించారు.

# ప్రజా సేవే నా లక్ష్యం...

- నిస్వార్థ సేవకుడు "వేముల"...
- రూపాయి ఆశించకుండా వార్డును అభివృద్ధి చేశాను
- 76జిఓ ద్వారా 200 మందికి పట్టాలు పంపిణీ
- మరల బరిలో ఉన్న... ఆశీర్వదించండి...
- కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి
- వేముల ప్రసాద్ బాబు...



కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



తాను పదవిలో ఉన్న కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తన గెలుపునకు నాంది అవుతాయని.. ప్రజాసేవే నా అంతిమ లక్ష్యం అంటూ నిస్వార్థ సేవకుడు వేముల ప్రసాద్ బాబు వేడుకుంటున్నారు. కార్పొరేషన్ ఎన్నికల బరిలో టిఆర్ఎస్ పార్టీ తరఫున 25వ డివిజన్ నుండి పోటీ చేస్తున్న ఆయన ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అభివృద్ధి అంటేనే వేముల.. వేముల అంటేనే అభివృద్ధి అని రూపాయి ఆశించకుండా 25వ డివిజన్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేముల ప్రసాద్బాబు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఏపవర్ హౌస్బస్తీ, సన్యాసిబస్తీ, బర్లిఫిట్లలో ఇంటింటా తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తానూ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి తన మాటల్లోనే... కెసిఆర్ పార్కు 2 ఎకరాల్లో మొక్కలు నాటడం జరిగిందని, రాజీవ్ పార్కులో ఫుట్బాలకోర్టు ఏర్పాటు చేశామని, ప్రగతిమైదానంలో టెన్నీస్ కోర్టును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, డివిజన్ ప్రజల తాగునీటి ఎద్దడి నివారణ కోసం సొంత ఖర్చుతో నాలుగు బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్టీ హాస్టల్ నుండి రాజీవ్పర్కు వరకు వీధిలైట్లు ఏర్పాటు చేశామని, డివిజన్లో ప్రజల సౌకర్యార్థం రూ.55 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేశానని, సొంత ఖర్చులతో మినరల్వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉచితంగా ప్రజలకు మంచినీటిని అందిస్తామన్నారు. సింగరేణి ఎస్టేట్ అధికారులతో మాట్లాడి సింగరేణి స్థలంలో బంగార పోచమ్మగుడి నిర్మాణానికి కృషి చేయడం జరిగిందన్నారు.

### - 76జిఓ ద్వారా 200 మందికి పట్టాలు పంపిణీ

76 జిఓ ద్వారా 200మందికి క్రమబద్ధీకరణ పట్టాలు అదించామని, 36మంది నిరుపేదలకు 75గజాల స్థలాలను ఇప్పించడం జరిగిందని, 20మందికి డబుల్ బెడ్రూం ఇప్పించామని, దళిత బంధువు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున రెండు కుటుంబాలకు అందించామన్నారు. డివిజన్ లో ఇంటి నెంబర్లు లేక ఇబ్బందులు పడుతున్న 50 మందికి ఇంటినెంబర్లు ఇప్పించడం జరిగింద న్నారు. సిసిరోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధిదీపాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నానన్నారు. ఈనెల 11న జరిగే కార్పోరేషన్ ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక





**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కాంగ్రెస్ మద్దతుతో బరిలో
# మిరియాల అనూష...

- కొత్తగూడెం 13వ డివిజన్ నుంచి పోటీ
- మంత్రుల ఆశీస్సులతో బీఫామ్ అందుకున్న యువతి



కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 13 డివిజన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిరియాల అనూష కాంగ్రెస్ పార్టీ బీఫామ్ అందుకున్నారు. అతి చిన్న వయసులో హేమాహేములను తలదన్ని కాంగ్రెస్ పార్టీ టికెట్ తగ్గించుకోవడం ఆషామాషీ విషయం కాదని 13వ డివిజన్ ప్రజలు చర్చించుకుంటున్నారు. విద్యావంతురాలైన అనూష తమ డివిజన్ కు వన్నె తెస్తుందని ప్రజలు ఆకాంక్షి స్తున్నారు. మిరియాల అనూష మాట్లాడుతూ... తన కుటుంబాన్ని నమ్మి టికెట్ కేటాయించినందుకు జిల్లా అధ్యక్షురాలతో పాటు మంత్రులకు ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తన కుటుంబం మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టు కుంటామని గెలిచిన తర్వాత 13వ విషయంలో భేదాలు లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందించగలరని తెలిపారు. 13వ డివిజన్ ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో తనను గెలిపించాలని పేరుపేరునా ప్రార్థించారు.



# "ఉప్పుశెట్టి" గెలుపు నల్లేరుపై నడకే...

- 6వ డివిజన్ నుంచి ఉప్పుశెట్టి రాహుల్ పోటీ
- టీడీపీ, ప్రజాసంఘాల మద్దతుతో విస్తృత ప్రచారం...

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 6వ డివిజన్ కార్పొరేటర్ పదవికి టీడీపీ, ప్రజాసంఘాల మద్దతుతో సీపీఐ అభ్యర్థిగా ఉప్పుశెట్టి రాహుల్ ప్రభావవంతమైన పోటీ చేస్తున్నారు. ప్రజా సేవా రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. రాహుల్ తన రాజకీయ, సామాజిక సేవా ప్రయాణాన్ని ఏఐఎస్ఎఫ్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు, కార్యదర్శిగా ప్రారంభించారు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గ కార్యదర్శిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడిగా, సీపీఐ పాల్వంచ పట్టణ సహాయ కార్యదర్శిగా రెండు సార్లు పనిచేశారు. ప్రస్తుతం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సేవలందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రాహుల్పై పలు కేసులు నమోదు కావడం ఆయన ఉద్యమ పట్ల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. విద్యార్థి నాయకుడిగా 15 సంవత్సరాల అనుభవంతో పాటు, పాల్వంచ మున్సిపల్ కౌన్సిలర్గా రెండు సార్లు ఎన్నికై ప్రజాసేవ చేశారు. అదేవిధంగా, సీపీఐ పట్టణ కార్యదర్శిగా 16 సంవత్సరాల పాటు సేవలందించారు. వృత్తిరీత్యా న్యాయవాదిగా ఉన్న ఉప్పుశెట్టి రాహుల్, తన బహుముఖ అనుభవంతో 6వ డివిజన్ ప్రజలకు నవంర్ధవంతమైన, బాధ్యతాయుతమైన ప్రాతినిధ్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# "కూరపాటి".. అభివృద్ధిలో "ఘనాపాటి"

- ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కూరపాటి
- తాము చేసిన అభివృద్ధిని వివరిస్తూ గెలుపు దిశగా పయనం
- ప్రజల అభిమానాన్ని చేరుకుంటున్న కూరపాటి సుధాకర్ రాజు







కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

మున్సిపల్ కౌన్సిలర్ గా తన సతీమణి ఉన్న సమయంలో వార్డు అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుతం కార్పొరేషన్ ఎన్నికల్లో తన గెలుపునకు పునాది అని కొత్తగూడెం కార్పొరేషన్ 14వ డివిజన్ నుంచి సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూరపాటి సుధాకర్ రాజు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని రామవరం ఎస్సీబీ నగర్ లో ఆయన ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేశారు. తన భార్య కూరపాటి విజయలక్ష్మి కౌన్సిలర్ గా ఉన్న సమయంలో వార్డు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశామని నిధులు సరిపడా లేకపోయినా తమ సొంత ఖర్చులతో అభివృద్ధి చేసి చూపించమని ఈసారి కార్పొరేషన్ ఎన్నికల బరిలో తాను పోటీ చేస్తున్నానని కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధిలో ఘనపాటిగా పేరుపొందిన కూరపాటికీ ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుంది. ఎవరెన్ని గురిచేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని, కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కూనని ఎనలేని కృషి చేశారని, ప్రిపరేషన్ ఎన్నికల్లో బరిలో ఉన్న సిపిఐ అభ్యర్థులను గెలిపించుకొని కార్పొరేషన్ మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు.




# విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి దేవభక్తిని లక్ష విరాళం

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 3(ప్రభాతవార్త):



ఖమ్మం కార్పొరేషన్ 4వ డివిజన్ లో కొలువై ఉన్న శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయానికి దేవ భక్తిని కిషోర్ లక్ష రూపాయల నగదును మంగళవారం విరాళంగా ఆలయకమిటీ చైర్మన్ నాగండ్ల కోటేశ్వరరావుకు అందజేశారు. ఫిబ్రవరి 15 న శివరాత్రి పురస్కరించుకొని దేవభక్తుని ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి లక్ష (..1,00,000) లక్ష రూపాయలను దేవాలయ చైర్మన్,6వ డివిజన్ కార్పొరేటర్ అయిన నాగండ్ల కోటేశ్వరరావుకి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ దేవభక్తుని కిషోర్ బాబు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారికి వారి కుటుంబ సభ్యులకి శివుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కమిటీ తరఫున కోరారు.

# గెలుపు ముందంజలో రేసుగుర్రం...

- విద్యారంగం నుంచి రాజకీయ రంగంలోకి

మంగులూరి శివరామకృష్ణ ప్రసాద్

పాల్వంచ టౌన్,ఫిబ్రవరి 03 (ప్రభాతవార్త):





కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 45వ డివిజన్ కార్పొరేటర్ పదవికి టీడీపీ బలపరచిన సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంగులూరి శివరామకృష్ణ ప్రసాద్ (గౌతమి కృష్ణ) జనాదరణ పొందుతున్నారు. గౌతమి స్కూల్ చైర్మన్‌గా తన ప్రస్థానం ప్రారంభించిన శివరామకృష్ణ ప్రసాద్, విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భారతీయ విలువలు, దైవభక్తిని అందించి, వారి జీవితాలను సుదిశలో నడిపించిన తొలి వ్యక్తిగా గుర్తింపు పొందారు. విద్యారంగంలో తనదైన ముద్ర వేసిన తర్వాత, ఇప్పుడు ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయ రంగంలోకి అడుగుపెట్టారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ నుండి సమర్థవంతమైన పోటీ చేస్తున్న ఆయన, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, విలువ ఆధారిత పాలనను లక్ష్యంగా పెట్టుకున్నారు. కంకి కొడవలి, గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి, శివరామకృష్ణ ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అన్ని అభ్యర్థి ప్రార్థన...

# అన్ని ధానాల కన్న అన్న దానం మిన్న

- కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 3(ప్రభాతవార్త):




అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు అన్నారు. మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పసుమర్తి రామ్మోహన్రావు రాజ్యలక్ష్మి వివాహ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక 36వ డివిజన్లోని దేవాలయం వద్ద సుమారు 600 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా పసుమర్తి రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. 36వ డివిజన్లోని ప్రజలు సహాయ సహకారాలతో డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వారందరి రుణం తీర్చుకోలేనిదని ఇలా వివాహ వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ ప్రజలతో కలిసి భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డైరెక్టర్ తక్షణ మాజీ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు విచ్చేసి రామ్మోహన్ రావు సేవా కార్యక్రమానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ శ్రీ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గోళ్ల రాధాకృష్ణమూర్తి మాశెట్టి వరప్రసాద్ రీజియన్ చైర్మన్ దాస శ్రీనివాసరావు జోన్ చైర్మన్ వేమిశెట్టి మోహన్ దాస్ రీజియన్ సెక్రటరీ బుర్లె పుల్లారావు వాసవి క్లబ్ ఖమ్మం అధ్యక్షులు పసుమర్తి శ్రీనివాసరావు సెక్రటరీ వెచ్చ కృష్ణ ప్రసాద్ కోశాధికారి బూర్గుల జస్వంత్ వాసవి క్లబ్ గాంధీ చౌక్ , ఖమ్మం అధ్యక్షరాలు బోనగిరి సురేఖ సెక్రటరీ వేముల లత కోశాధికారి లక్ష్మీ ్మ భవాని,ఆత్మకూరు వెంకట రామారావు .ఆకుల సతీష్. మామిడాల వెంకటేశ్వర్లు. తాళ్లూరి శైలజ వెలిశాల అశ్విని ధన్నారపు వాసవి. శ్రీదేవి, 36వ డివిజన్ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా రామడుగు మనోహర్ రావు

- ఉమ్మడి ఖమ్మం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం



ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త ఫిబ్రవరి 4:



ఫిబ్రవరి 1 న హైదరాబాదులో బషీర్బాగ్, బాబు ఖాన్ ఎస్టేట్ లో జరిగిన తెలంగాణ ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో 6500 మంది సభ్యులు గల సంఘంలో ఏకగ్రీవంగా తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా రామడుగు మనోహర్ నీ ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, రఘునాథపాలెం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మనోహర్ రావు చిన్నతనం నుండే వ్యవసాయం పై మక్కువతో మొదట పురుగు మందుల కంపెనీలో పనిచేస్తూ, ఆ తర్వాత పురుగు మందులు, విత్తనాల వ్యాపార రంగంలో ప్రవేశించి గత 35 సంవత్సరాల నుండి ఇటు అగ్రి ఇన్పుట్ డీలర్లకు, అటు రైతులకు, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, ఆధునిక టెక్నాలజీ పై సూచనలు సలహాలు ఇస్తూ ,పట్టణ కమిటీ, జిల్లా కమిటీ నుంచి, ఈరోజు తెలంగాణ రాష్ట్ర కమిటీ జనరల్ సెక్రటరీగా ఎదగడం, అందరి మన్ననలు పొందడం, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు దక్కిన గౌరవంగా సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో నకిలీ విత్తనాలకు తావు లేకుండా ప్రభుత్వ నిబంధన మేరకు విత్తనాలు అమ్మకాలు జరిగే విధంగా అనునిత్యం పర్యవేక్షణ జరుపుతూ ఉంటారు. విత్తనాల, ఎరువుల, పురుగుమందుల కంపెనీల్లో పనిచేసే చిన్న, సన్న కారు ఉద్యోగులకు, వ్యవసాయ రంగంలో అన్నదాతలకు సంబంధించిన ఏ సమస్య వచ్చినా, ప్రతినిత్యం అండగా ఒక పెద్ద అన్నగా సేవలు చేస్తూ అందరి మన్ననలు పొందుతూ అనునిత్యం అందరికీ అందుబాటులో ఉండే మనోహర్ రావు కి రాష్ట్ర సెక్రటరీ పదవి రావడం జిల్లా వ్యవసాయ పరిశ్రమ హర్షం వ్యక్తం చేస్తుంది.

# 25వ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేస్వర్లు వృద్ధులకు నేత చీరలు పంపిణీ

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 3(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్న ( కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ) జన్మదిన సందర్భంగా 25వ డివిజన్ బస్తి దవాఖాన లో స్థానిక 25వ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు సబ్బులు పేస్టులు కొబ్బరి నూనె చేతి గ్లౌజులు మరియు వృద్ధులకు నేత చీరలు సుమారు వందమందికి పంపిణీ చేశారు . ఇలాంటి జన్మదినా వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జీడిమెట్ల వెంకన్న , భూమా సతీష్ , యాట మహేష్ , దేవరకొండ రమేష్ , నెల్లుట్ల ఏడుకొండలు , మృదులాకర్ శీను , పంది అనిత , చింతల రేణుక , రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# రెండు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం..

## - కౌన్సిలర్ల అభ్యర్థులకు బీఫామ్ అందించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర...

**సత్తుపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**

సత్తుపల్లి నియోజకవర్గం లో ఈనెల 11వ తేదీన జరగనున్న సత్తుపల్లి, కల్లూరు, మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ రెండు మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ధీమా వ్యక్తం చేశారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో 23 మంది బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులకు మంగళవారంబీ ఫారాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీలో గడిచిన రెండు సార్లు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించామని, తమ పాలనలో మున్సిపాలిటీ నీ అన్ని రంగాల్లో తీర్చిదిద్దామని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. తాము ప్రజలకు చేసిన అభివృద్ధి పనులే తిరిగి మమ్మల్ని గెలిపిస్తారని ఈ సందర్భంగా సండ్ర ధీమా వ్యక్తం చేశారు. కౌన్సిలర్ అభ్యర్థులుగా వార్డుల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులు వీరే....1 వార్డు మారుతి సూరిబాబు 2 వార్డ్ వీరపునేని రాధిక బాబి, 3 వార్డ్ కూసంపూడి మాధురి, 4 వార్డు షేక్ కరీముల్లా, 5 వార్డు కోనేటి అనురాధ, 6 వార్డ్ చిన్నంశెట్టి రాజ్యలక్ష్మి, 7 వార్డ్ రామిశెట్టి రాజేశ్వరి, 8 వార్డు షేక్ చాంద్ పాషా 9 వార్డ్ పూజల రవి 10 వార్డు ఆరెపుల ఆనందరావు, 11 వార్డ్ జాన్ మొహమ్మద్ మిర్జా, 12 వార్డ్ జొన్నలగడ్డ లత, 13 వార్డు గుంజ పెదమంగ, 14 వార్డు కూసం పూడి మహేష్ 15 వార్డ్ అక్షంతల వెంకట రామయ్య, 16 వార్డు అద్దంకి అనిల్ కుమార్, 17 వార్డు కొత్తూరు తులసి, 18 వార్డ్ తూతా లక్ష్మి



కుమారి, 19 వార్డ్ పాకలపాటి లక్ష్మి (సిపిఎం) 20 వార్డ్ బెల్లంకొండ రాము, 21 వార్డు మల్లూరు అంకంరాజు, 22 వార్డు మాటూరి భవాని, 23 వార్డ్ షేక్ షకీరా బేగం లకు బి బిఫారాలను సండ్ర వెంకట వీరయ్య అందించారు.

### - కల్లూరు మున్సిపాలిటీలో...

నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన కల్లూరు మున్సిపాలిటీకి ఈనెల 11 వ తారీకున జరుగుతున్న తొలి ఎన్నికల్లో అన్ని వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను రంగంలోకి దింపి వారికి మంగళవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బీఫారాలను అందించారు. ఒకటో వార్డు కర్నాటి నాగమణి, 2 వార్డ్ ఎక్కిరాల ప్రసన్నకుమార్, 3 వార్డ్ దాసరి చంద్రశేఖర్, 4 వార్డ్ బానోతు బాలు, 5 వార్డు అజ్మీర చింతామణి, 6 వార్డు బానోతు మమత, 7 వార్డు బానోతు కృష్ణ, 8 వార్డు లక్కినేని రఘు, 9 వార్డు కళ్యాణపు నవ్య, 10 వార్డ్ పెద్ద బోయిన మల్లేశ్వరావు, 11 వార్డ్ వికృతి మాధవి, 12 వార్డు మహమ్మద్ ఇస్మాయిల్, 13 వార్డు దార్ల లక్ష్మి, 14 వార్డు మహమ్మద్ రెహనా, 15 సయ్యద్ అస్మా, 16 వార్డు ఉబ్బన వెంకటరత్నం, 17 వార్డు కనపర్తి శ్యామల, 18 వార్డు పేడ కంటి కృష్ణయ్య, 19 వార్డు కంభంపాటి స్వరూప, 20 వార్డు యనమల శివ, లకు బిఫారాలను సండ్ర వెంకట వీరయ్య అందించారు.

# కొత్తగూడెం కార్పోరేషన్‌పై ఎర్రజెండా ఎగరాలి

## - ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు

## - అభ్యర్థులకు బి ఫారాలు అందజేత

**కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పోరేషన్పై ఎర్రజెండా ఎగరాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికలకు సంబందించి బరిలో ఉన్న అభ్యర్థులకు స్థానిక శేషగిరి భవన్ సిపిఐ కార్యాలయం లో ఆయన మంగళవారం బి ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఈనెల 11న జరగనున్న కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా సిపిఐ తన అభ్యర్థులను ప్రకటించిందని, టిడిపి, ప్రజా సంఘాల మద్దతుతో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ప్రజాక్షేత్రంలోకి వెళుతుందని చెప్పారు. సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పూర్తిగా పార్టీ




కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగానే కొత్తగూడెం కార్పోరేషన్ వ్యాప్తంగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల ముఖ్యమంత్రి, మంత్రులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నామనే భావన వద్దని, స్థానిక పరిస్థితులు, రాజకీయ సమీకరణాల్లో భాగంగానే ఈ నిర్ణయానికి వచ్చామన్నారు. గత రెండేళ్లలో కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు జరిగిందని, మారుమూల ప్రాంతాల్లో సైతం మౌలిక సదుపాయాల కల్పనకు శక్తివంచన లేని కృషి చేశామని, ఎన్నడూ జరగని అభివృద్ధి కొత్తగూడెం నియోజకవర్గంలో జరిగిందని, అనుక్షణం ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్నామని తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటుతో పాల్వంచ పరిధిలో 25నం. తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయని, దీంతో ఆ ప్రాంత అభివృద్ధి శరవేగం కానుందన్నారు. కార్పోరేషన్ కాకుండా ఆనే శక్తులు కుట్రలు పన్నాయని, వారి కట్రలు, కుతంత్రాలను పటాపంచలు చేస్తూ తామిచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వం అనతికాలంలోనే కొత్తగూడెం కార్పోరేషను ప్రకటించిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, సిపిఐ అభ్యర్థులు గెలవడం ద్వారా కొత్తగూడెం కార్పోరేషన్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు దూసుపోనుందని, కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగిరేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డిఐఓ
- **2,470** మంది హాజరు, **211** మంది గైర్హాజరు
- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు సజావుగా కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం ఆయన ములకలపల్లి, అశ్వరావుపేట మండలాల్లోని పలు జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ములకలపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ప్రయోగ పరీక్షల నిర్వహణ విధానం, ప్రయోగశాలల ఏర్పాట్లు, విద్యార్థుల హాజరు నమోదు, ప్రశ్నపత్రాల భద్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం అశ్వరావుపేట మండలంలోని ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలను కూడా తనిఖీ చేసి పరీక్షలు నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. రెండవ రోజు నిర్వహించిన ప్రయోగ పరీక్షల హాజరు వివరాలను సమీక్షించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, ఉదయం నిర్వహించిన పరీక్షలలో సాధారణ విభాగానికి కేటాయించిన 1,295 మందిలో 1,263 మంది హాజరుకాగా 32 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. వృత్తి విద్య విభాగానికి కేటాయించిన 1,386 మందిలో 1,207 మంది హాజరుకాగా 179 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. మొత్తం ఉదయం జరిగిన పరీక్షలకు 2,681 మందికి గాను 2,470 మంది హాజరై 211 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలలో సాధారణ విభాగానికి కేటాయించిన 880 మందిలో 861 మంది హాజరుకాగా 19 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. వృత్తి విద్య విభాగానికి కేటాయించిన 1,365 మందిలో 1,308 మంది హాజరుకాగా 58 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. మొత్తం మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 2,245 మందికి గాను 2,169 మంది హాజరై 77 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ... ప్రయోగ పరీక్షలు పూర్తయ్యే వరకు అన్ని పరీక్ష కేంద్రాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని కళాశాల యాజమాన్యాలను ఆయన ఆదేశించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లందు ఉపాధ్యాయుడు మోతీరామ్ మృతికి ఎంఈఓ సంతాపం

**ఇల్లందు, ఫిబ్రవరి 3: ప్రభాతవార్త:**



ఇల్లందు మండలం లచ్చగూడెం యూపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు మోతీరామ్ అకాల మరణంపై మండల విద్యాధికారి ఎం. ఉమాశంకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మోతీరామ్ ఈ రోజు ఉదయం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ, మోతీరామ్ నివాసాన్ని సందర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంఈఓ, విద్యాభివృద్ధికి మోతీరామ్ చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. "ఒక మంచి ఉపాధ్యాయుడిని కోల్పోవడం విద్యాశాఖకు తీరని లోటు"ని పేర్కొన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# ఆంజనేయ స్వామి ఆలయానికి



# విగ్రహం, దర్వాజ వితరణ

**ఇల్లందు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

స్థానిక అనంతారం తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు తమ ఉదారతను చాటుకున్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా విగ్రహాన్ని మరియు ప్రధాన దర్వాజను బహుకరించారు. దాతల వివరాలు:విగ్రహంఇల్లందుకు చెందిన న్యూ శ్రీలక్ష్మి నరసింహ ఎంటర్‌ప్రైజెస్ అధినేతలు కాటేపల్లి సుధారాణి శ్రీనివాసరావుల కుమారులు కాటేపల్లి నరేష్, లవ కుమార్ లు స్వామి వారి



# ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించాలి

**!!సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్**

*దమ్మపేట, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):*
ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని పట్వారి గూడెం, దమ్మపేట



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శారద, సునీత అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ ఆశ వర్కర్లను స్వచ్ఛంద సేవకులుగా కాకుండా రెగ్యులర్ వర్కలుగా గుర్తించాలని 45,46 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సులు అమలు చేయాలని, స్కీం కార్మికుల కోసం పే కమిషన్ నియమించాలని అన్నారు. ప్రస్తుత కేంద్ర బడ్జెట్ ఆరోగ్య రంగానికి వున్న నిధులు తగ్గించి ఆశ వర్కర్లకు వేతనాలకు పెంచకుండా చేసిందని అన్నారు. ఆశ వర్కర్లను శాశ్వత ఆరోగ్య కార్యక్రమం పథకంగా నిర్ణయించాలని, దేశవ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులు అమల్లోకి తేవాలని, ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు , శ్రీలత, రాధా, రజిని నాగమణి, భాగ్యమ్మ, సరోజినీ పాల్గొన్నారు.

# అభ్యర్థులకు బిఫాంలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):*
అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేస్తున్న కౌన్సిల్ అభ్యర్థులకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా బిఫాంలను పంపిణీ చేశారు. మంగళవారం నిర్వహించిన



కార్యక్రమంలో పార్టీ బలపర్చిన 22వార్డుల కౌన్సలర్ అభ్యర్థులకు పంపిణీ చేసిన అనంతరం జారె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పార్టీ క్రమశిక్షణతో పాటు ప్రజాస్వామ్య విలువలను పాటిస్తూ అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. అశ్వారావుపేట అభివ ద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని, మున్సిపల్ ఎన్నికలు స్థానిక అభివ ద్ధికి పునాదివంటివని అన్నారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే నాయకత్వం కాంగ్రెస్ పార్టీ వద్ద ఉందని అన్నారు. ఈ క్రమంలో అభ్యర్థులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అభ్యర్థులు,కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆశలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):*
ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని, వీరిని కార్మికులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వినాయక పురం, ప్రాజెక్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నాగమణి, తిరపతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర బడ్జెట్ ఆరోగ్య రంగానికి వున్న నిధులు తగ్గించి ఆశ వర్కర్లకు వేతనాలకు పెంచకుండా చేసిందని అన్నారు. ఆశ వర్కర్లను శాశ్వత ఆరోగ్య కార్యక్రమం పథకంగా నిర్ణయించాలని, దేశవ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులు అమల్లోకి తేవాలని ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సుజాత, సమత, రత్నకుమారి, బుల్లెమ్మ , రాధ, సునీత తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ప్రయోగ పరీక్షలు పగడ్బంధీగా నిర్వహించాలి

**!!జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు**

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):*
ఇంటర్మీడియట్ వార్షిక ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు సజావుగా కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం



ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలను సందర్శించి ప్రయోగ పరీక్షల నిర్వహణ విధానం, ప్రయోగశాలల ఏర్పాట్లు, విద్యార్థుల హాజరు నమోదు, ప్రశ్నపత్రాల భద్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం అశ్వారావుపేట మండలంలోని ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలను కూడా తనిఖీ చేసి పరీక్షలు నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, ప్రయోగ పరీక్షలు పూర్తయ్యే వరకు అన్ని పరీక్ష కేంద్రాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని కళాశాల యాజమాన్యాలను ఆయన ఆదేశించారు.

# 15వ వార్డులో ప్రచారం చేసిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):*
అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సిపిఎం పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని మోర్ల రాజేశ్వరి విజయాన్ని కాంక్షి స్తూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రజల మధ్యకు వెళ్లిన ఆయన వారి సమస్యలను, అవసరాలను తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించి రాజేశ్వరి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# డిసిసి బ్యాంక్ మేనేజర్ కు సన్మానం

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త :*



దమ్మపేట డిసిసి బ్యాంక్ మేనేజర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రూపావతి ని మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, కోపరేటివ్ డైరెక్టర్ చిన శెట్టి సత్యనారాయణ, గోపవరపు వంశీ, దారా పాపారావు, చిన శెట్టి సత్యనారాయణలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సేవలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు.

# మహిళా సంఘాల యూనిట్‌లను పరిశీలించిన కలెక్టర్

*దమ్మపేట, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):*
జిల్లా కలెక్టర్ జితేష్వి పాటిల్ మంగళవారం పశుసంవర్ధక శాఖ ఎడి అమయ్ కుమార్‌తో కలిసి మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో మహిళా సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నడుస్తున్న కౌజుపిట్టల పెంపకం యూనిట్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గుడ్లను పొదిగించడం పిల్లలను పెంచడం వంటి ప్రక్రియను నిర్వాహకులు ప్రసాద్!!కృష్ణవేణి దంపతుల ద్వారా తెలుసుకున్నారు. ఈ యూనిట్ ద్వారా ఇప్పటికే జిల్లాలో వివిధ మండలలాలకు ఆసక్తి కలిగిన సంఘ సభ్యులకు పిల్లలను పంపిణీ



చేయడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరింత ఉత్పత్తి పెంచాలని అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్రాల కొరకు ప్రతిపాదనలు తయారు చేసి నాబార్డ్ ద్వారా అందజేయవలెనని ఎపిఎంకి సూచించారు. అదేవిధంగా లింగాలపల్లి గ్రామంలో చాపా బాలకృష్ణ అనే గిరిజన యువరైతు ఉదయ్ ఆక్వా ద్వారా ఏర్పాటు చేసిన కొరమీను చేపల యూనిట్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఇప్పటికే బాలకృష్ణ తన ఆయిల్ ఫామ్ తోటలో ఏవిధమైన రసాయన, క్రిమి సంహారక మందులు వాడకుండా కేవలం ఘన, ద్రవ జీవామృతాల ద్వారానే మంచి దిగుబడి సాధించడం తెలుసుకున్నారు. అతని ఆసక్తి ని గమనించిన కలెక్టర్ సెర్ప్ ద్వారా సమీకృత ప్రకృతి వ్యవసాయం చేయించవలసినదిగా స్థానిక ఎపిఎంకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్ర రెడ్డితో పాటు గ్రామ సమాఖ్య సభ్యులు, స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



## వైరా మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులు వీరే

వైరా టౌన్ ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)

వైరా మున్సిపల్ బరిలో బిఆర్ఎస్ సిపిఎం సిపిఐ అభ్యర్థులు 1 వార్డు.. మద్దెల రవి (బి ఆర్ ఎస్) 2 వార్డ్.. తిరుపతి శివకుమారి (బి ఆర్ ఎస్)3 వార్డు.. కారుకొండ బోస్ (బి ఆర్ ఎస్)4 వార్డ్.. నిమ్మ తోట జయమ్మ (బి.ఆర్.ఎస్)5 వార్డ్... కట్టాస్వరూపారాణి (బి ఆర్ ఎస్)6 వార్డు.. మాదినేని రజిని (సి పి ఎం) 7 వార్డు.. పనితి శాంతయ్య (బి ఆర్ ఎస్) 8 వార్డు... చిలక చిన్న కోటయ్య(బి ఆర్ ఎస్)

9 వ వార్డు.. గుడిమెట్ల రజిత (సి పి ఎం)10 వార్డు.. కిన్నెర కృష్ణ (సి పి ఎం)11వ వార్డు.. దొంతబోయిన వెంకటేశ్వర్లు (బి ఆర్ ఎస్)12 వ వార్డు.. మాదినేని సునీత (బి ఆర్ ఎస్)13 వ వార్డు.. మాదినేని నాగరాణి (బి ఆర్ ఎస్)14వ వార్డు.. వాంకుడోత్ వీరన్న (బి ఆర్ ఎస్)15వ వార్డు.. నల్లమోతు శైలజ(సి పి ఐ)16వ వార్డు.. రాచబంటి బాలకృష్ణ (బి ఆర్ ఎస్)17వ వార్డు.. రచర్ల పద్మ (బి ఆర్ ఎస్)18 వ వార్డు... రాచ బంటి శ్రీదేవి (బి ఆర్ ఎస్)19 వార్డు... దామా ఉమా (బి ఆర్ ఎస్)20 వార్డు... ఆ దూరి రాధా (బి ఆర్ ఎస్)

## పాలడుగు లో పర్యటించిన జిల్లా కలెక్టర్ అనుదీప్

వైరా రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

వైరా మండలంలో మండలంలోని ఎంపీపీ ఎస్ పాలడుగును స్వయంగా పర్యవేక్షి ంచారు సందర్శించి ఈసీఆర్ 2.0 క ఉపాధ్యాయులతో రివ్యూ చేసారు విద్యార్థి వారి గా మొదటి వారం నుండి పదవ వారం వరకు వారి వారి ప్రోగ్రెస్ ని అడిగి రికార్డు కూడా చూడడం జరిగింది పదో వారం వరకు ఏ విద్యార్థి అయితే ఇంకా వర్డ్ లెవల్లో ఉన్నారు



ఆ విద్యార్థులని ఒక దగ్గర కూర్చోబెట్టి తర్ఫీదును ఇవ్వమని చెప్పడం జరిగింది మూడో తరగతి విద్యార్థులకు ఇట్టి సామర్థ్యాలపై తరగతి గదిలో పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరచడం జరిగింది అలాగే తిరిగి వెళుతూఅని నాకు చెప్పి మంచిగా ఉందని చెప్పడం జరిగింది.పాలడుగుఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు పాఠశాల పరిశుభ్రంగా ఉంచినటువంటి పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు

## వైరా మున్సిపాలిటీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు

వైరా టౌన్ ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)

వైరా మున్సిపల్ బరిలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా 1.వార్డ్ మోర్ శ్రీకాంత్2 వార్డు బత్తుల గీ3.వార్డ్ బోర్ర ఉమాదేవి4 వార్డు వేముల శ్రావణి5.వార్డ్ మిట్టపల్లి రాఘవరావు6 వార్డు కాపా చంద్రకళ 7.వార్డ్ పనితి సైదులు8 వార్డు కన్నెగంటి నగేష్9.వార్డ్ కట్ల సంతోష్10 వార్డు బొడ్డు త్రివేణి 11 వార్డు కొల్లి రమేష్12 వార్డ్ మిట్టపల్లి కృష్ణవేణి13 వార్డు ముళ్లపాటి విజయలక్షి ్మ 14.వార్డ్ ధారావత్ వెంకటేశ్వర్లు15 వార్డు రాంపూడి రాజ్యలక్షి ్మ16 వార్డు రాచబంటి బలరామ1్య7 వార్డు బత్తుల సుమతి18.వార్డ్ గోరంట్ల శ్రీదేవి19.వార్డ్ చింత నిప్పు సులోచ20 వార్డు ఉండ్రు వరలక్షి ్మ లను కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్టు వెల్లడించారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పేరు మార్చవద్దు

### కామేపల్లి మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య

కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చవద్దని కామేపల్లి మాజీ ఉపసర్పం చ్ రాయల లక్ష ్మయ్య మంగళవారం డి మాండ్ చేశారు.మహాత్మా గాంధీ పేరుతో పథకమును యధాతథంగా కొనసాగిం చాలని కోరారు.మహాత్ముని పేరును తొల గించి ఇతరుల పేరుతో పథకాన్ని అమలు చేస్తే పేదలు, కూలీలు, ప్రజలు ఎంత మాత్రం సహించరని అన్నారు. పేదరిక నిర్మూలన, పేదల అభ్యున్నతి, వలసల నియంత్రణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష ్యంగా గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేసిందని గుర్తు చేశారు.పేదలకు పథకం ద్వారా చేతినిండా పని



కల్పించి కడుపు నిండా అన్నం పెట్టి ఆదుకోవడం జరిగిం దని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో చారిత్రాత్మకమైన ఉపాధి హామీ పథకంపేరును ఎట్టి పరిస్థితుల్లో మార్చవద్దని డిమాండ్ చేశారు.రాజకీయ కక్షపూరితం గా మహాత్ముని పేరును తొలగిస్తే ఈ సమా జం కేంద్ర ప్రభుత్వాన్ని సహించదని హెచ్చ రించారు.

## క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదం

**క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**ప్రజా పాలన ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట**

**తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలంగా ణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, ఎంపీడీవో జి. రవీందర్, ఎంఈఓ జి.వెంకట్ అన్నారు. కామేపల్లి మండలం గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మం డల స్థాయి సీఎం కప్ పోటీలను మంగ ళవారం ప్రారంభించారు.స్వయంగా క్రీడ లు ఆడి వారు పోటీలను ప్రారంభించా రు.అనంతరం రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి





మాట్లాడుతూ విద్యార్థులు విద్యారంగం తో పాటు క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపుని చ్చారు.క్రీడలపై మక్కువను పెంపొందించు కోవాలని కోరారు.క్రీడలు ఐకమత్యాన్ని పెం పొందిస్తాయన్నారు.క్రీడల అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం పెద్దపీట వేస్తుం దని అన్నారు.కనుమరుగవుతున్న గ్రామీ ణ క్రీడలకు జీవం పోస్తుందని పేర్కొన్నారు.క్రీడాకారులు క్రీడారంగంలో రాణింపుకు త మలో ఉన్న నైపుణ్యాన్ని చాటి చెప్పేందు కు సీఎం కప్ పోటీలు ఉపయోగపడతా యన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ కమలా దేవయ్య, ఉప సర్పంచ్ఆలోత్ తారా శివ, ఉన్నత పాఠశాల హెచ్ఎం జె.సత్యం, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లింగా నాయక్, పీఈటి ముజా హిద్, మండల పరిధిలోని సర్పంచులు,క్రీడాకారులు, క్రీడా అభిమానులు,విద్యా ర్థులు,గ్రామస్తులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజలను నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాల పాటి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష ్మయ్య, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, దేవేండ్ల రామకృష్ణ, బొడ్డు లక్షీ ్మనారాయణ, హెచ్ఎంలు తోట మళ్ళ పవన్ పి.రాములు, జి.శ్రీనివాసరా వు,ఉపాధ్యాయులు నాగేశ్వరరావు తదిత రులు పాల్గొన్నారు.

## ఆర్‌బిఎన్ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్‌కు సంబంధించిన 2026 నూతన క్యాలెండర్, డైరీను మండల కేంద్రమైన తల్లాడలో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఆర్‌బిఎన్ సీఈఓ మోదుగు బాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీరబాబుతో పాటు సీనియర్ జర్నలిస్టు ఎండి. బహుదూర్‌ను శాలువాలతో సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొడ్ల బాబురావు, మోదుగు జయరాజు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, మెట్టెల సైదులు బాబు తదితరులు పాల్గొన్నారు.






## ఆంజనేయ స్వామి ఆలయానికి విగ్రహ దర్వాజా వితరణ

కారేపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

సింగరేణి మండలం అనంతరం తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న



ఆంజనేయ స్వామి ఆలయానికి విగ్రహం దర్వాజా ఏర్పాట్లకు సంబంధించి మంగళవారం వితరణగా చెక్కును అందజేశారు.ఇల్లందు కు చెందిన న్యూ శ్రీలక్షి ్మ నరసింహ ఎంటర్ప్రైజెస్ అధినేత కాటేపల్లి సుధారాణి, శ్రీనివాసరావు ల కుమారులు కాటేపల్లి నరేష్, లవ కుమార్ లు ఆంజనేయ స్వామి విగ్రహాన్ని, ఆలయ దర్వాజను ఇల్లందు సునీత ఫ్యాషన్ అధినేత చిమల కరుణకర్ అందించారు. ఈకార్యక్రమంలో వాంకుడోత్ రవికుమార్, వాంకుడోత్ నరేష్, మూడ్ సాయితేజ, వాంకుడోత్ సతీష్, వాంకుడోత్ సందీప్, వాంకుడోత్ సుమన్ పాల్గొన్నారు.

## 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.

**టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు పిలుపు.**

ఏన్కూరు,ఫిబ్రవరి 03, ప్రభాత వార్త :

ఈనెల 5వ తేదీ గురువారం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని మూల పోచారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు మండల అధ్యక్షులు బి.రామ్ చంద్ అధ్యక్షతన జరిగిన మండల కమి టీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి డిఎస్.నాగే శ్వరరావు మాట్లాడుతూ..సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత (టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని..సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ వి ధానాన్ని అమలు చేయాలని..ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని..జాతీయ విద్యా వి ధానాన్ని రద్దు చేయాలని..కాంట్రాక్ట్ తాత్కాలిక ఉపాధ్యాయులకు కనీస వేత నం అమలు చేయాలని..పాఠశాలల విలీనాన్ని నిలిపివేయాలని..ఉపాధ్యా య ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని..ఇతర సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఆయన డిమాండ్ చేశారు.5వ తేదీ గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కు ఉపాధ్యాయులు అంతా అ ధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం.పుల్లయ్య,మం డల ఉపాధ్యక్షులు శ్రీ దేవి,జర్పల పుల్లయ్య,కోశాధికారి నరసింహారావు,ప్రధా నోపాధ్యాయుడు జి.నాగరాజు, బి.రవి,శ్యామల,సింగ్యా, రమేష్,పి.శ్రీనివాస్‌యం.చందర్ రావు,సుస్మిత,ఉషశ్రీ, వెంకటరమణ, జె.నాగేశ్వరరావు,శ్యాంకు మార్,హర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో 84 మంది, కల్లూరులో 72 మంది పోటీ..

**- రెండు మున్సిపాలిటీల్లో త్రిముక పోటీ..**

సత్తుపల్లి ఫిబ్రవరి3 ప్రభాతవార్త:



నియోజకవర్గంలో ఈనెల 11 జరగనున్న సత్తుపల్లి, కల్లూరు, మున్సిపాలిటీ ఎన్నికల ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం రెండు మున్సిపాలిటీల్లోని సత్తుపల్లిలో 84 మంది, కల్లూరు లో 72 మంది చొప్పున రంగులో ఉన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క వార్డుకు ఇద్దరు చొప్పున నామినేషన్లు వేసినప్పటికీ విత్డ్రాల్ నాటికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు భూజ్జగింపులతో రంగంలో ఉన్నవాళ్లు తప్పుకోవడం జరిగింది. పై రెండు మున్సిపాలిటీలోని కాంగ్రెస్ అన్ని వార్డుల్లో అభ్యర్థులు రంగంలో ఉండగా, బిఆర్ఎస్ పార్టీ సిపిఎం ఒక వార్డుతో పొత్తు పెట్టుకోవడంతో 22 వార్డులకి బిఆర్ఎస్ పోటీ చేస్తుంది. అలాగే బిజెపి పార్టీ మూడో వార్డు మినహా మిగిలిన 22 వార్డులకు పార్టీ తరఫున అభ్యర్థులను రంగంలోకి దించింది. వీరితో పాటుగా సిపిఐ కాంగ్రెస్ తో పొత్తు కుదరకపోయేటప్పటికి రెండు వార్డుల్లో విడిగా పోటీ చేస్తుంది. అదేవిధంగా జనసేన పార్టీ రెండు వార్డుల్లో అభ్యర్థులను పోటీలోకి దించింది. స్వతంత్రులు పలు వార్డుల్లో ఐదుగురు పోటీ చేస్తున్నారు. పై రెండు మున్సిపాలిటీల్లోని అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు బిజెపి కూడా అభ్యర్థులను రంగంలోకి దించటంతో ప్రతి వార్డులో త్రిముకపోటీఅనూహ్యమైనది. పార్టీ పరంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో సత్తుపల్లి, కల్లూరు, మున్సిపల్ కమిషనర్లు కే నరసింహం, రామ్ దుర్గా రెడ్డి లు తుది జాబితా ప్రకటించి ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన గుర్తులను రంగంలో ఉన్న అభ్యర్థులకు కేటాయించడం జరిగిందని, స్వతంత్రులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు అక్షర క్రమంలో పలుగుర్తులనుకేటాయించినట్లు వారు ప్రభాతవార్తకు తెలిపారు.

**- కల్లూరులో 72 మంది రంగంలో ఉన్నారు...**




కల్లూరు మున్సిపాలిటీ లోని 20వార్డులలోనామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసిన అనంతరం తుది జాబితాను మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి మంగళవారంప్రకటించారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన, స్వతంత్రులు మొత్తం 72 మంది రంగంలో ఉన్నట్టు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుండి 20 మంది, బిఆర్ఎస్ పార్టీ నుండి 20 మంది బిజెపి పార్టీ నుండి 16 మంది, బీఎస్పీ పార్టీ నుండి ముగ్గురు, జనసేన పార్టీ నుండి ముగ్గురు, స్వతంత్రులు ఎనిమిది మంది, ఇతరులు ఇద్దరు చొప్పున రంగంలో ఉన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు పార్టీ గుర్తులను కేటాయించగా, మిగిలిన రంగంలో ఉన్న స్వతంత్రులకు వారిని అక్షర క్రమంలో గుర్తులను కేటాయించారు. ఈ మున్సిపాలిటీలో అన్ని వార్డులలో త్రిముక పోటీ అనివార్యమైంది.

# అన్ని వార్డులలో కాంగ్రెస్ జెండా ఎగరాలి...

**- ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి...**

**- అభ్యర్థులకు బి ఫామ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే...**

సత్తుపల్లి ఫిబ్రవరి3 ప్రభాతవార్త:



సత్తుపల్లి మున్సిపాలిటీకి ఈనెల 11వ తేదీన జరుగుతున్న ఎన్నికల సందర్భంగా మున్సిపాలిటీలోని 23 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న 23 మంది అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ తరఫున బీఫామ్ లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మంగళవారం క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లుగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న 23 మంది అభ్యర్థులకు ఎమ్మెల్యే విజయం సాధించడానికి పలు దశ దిశానిర్దేశాలను వివరించారు. బీ ఫామ్ లు పొందిన అన్ని వార్డులకు చెందిన అభ్యర్థులు అందర్నీ కలుపుకొని గెలుపు కోసం కృషి చేయాలని పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎమ్మెల్యే సూచించారు. వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్రాన్ని తీసుకురావడంతో పాటు దేశంలో ఎన్నో ప్రాజెక్టులు, నిర్మించిన చరిత్ర గల పార్టీ నుంచి బీఫామ్ పొంది పోటీ చేయటం చాలా అదృష్టంగా భావించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థులకు సూచించారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత పది వేళ్ళ కాలంలో చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండేళ్ల కాలంలో ఎన్నో చేశారని ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం చేసి పెట్టిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దేననిపథకాలు ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలని ఎమ్మెల్యే అభ్యర్థులకు సూచించారు. మున్సిపాలిటీలో ప్రతి వార్డులో నిరుపేదలకు ఇల్లు, పింఛన్లు, కళ్యాణ్ లక్ష్మి ౣ షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ పండు తదితర పథకాలు అందిస్తున్నామని ఈ పథకాలు ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు గాది చెన్నారావు, మాజీ సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, ఉడతనేని అప్పారావు, చల్లగుండ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



**- కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు వీరే..**

కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న ఈ దిగువ తెలిపిన 23 మందికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద క్యాంపు కార్యాలయంలో మంగళవారం బీ ఫామ్ లనుఅందజేశారు. 1 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మట్టా ప్రసాద్, 2 వార్డ్ అభ్యర్థిగా నాయుడు రాధిక, 3 వార్డు, బొంతు సుమలత, 4 వార్డు షేక్ మోలాలి, 5 వార్డు షేక్ అక్కింపాషా, 6 వార్డు తోట సుజలా రాణి, 7 వార్డ్ మహమ్మద్ నసీమ, 8 వార్డ్ బండారు శరత్చంద్ర, 9 వార్డ్ జగన్నాథం శీను, 10, వార్డు మట్టా దేవజ్యోతి, 11 వార్డు ఎస్కె నాగుల్ మేరా, 12, వార్డ్ సింగ పావు నాగలక్ష్మి ౣ13 వార్డు ఉప్పు నాగమణి, 14, వార్డ్ పింగళి శామ్యూల్, 15 వార్డ్ దూదిపాల రాంబాబు, 16 వార్డు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, 17 వార్డు చావా స్వరూపారాణి,18 వార్డు పరస మానస, 19 వార్డు కర్నాటి విజయ్ కుమారి, 20 వార్డ్ మహమ్మద్ కమల్ భాష, 21 వార్డ్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, 22 వార్డు మహమ్మద్ రహనా బేగం23 వార్డ్ విరవాడ అపర్ణ లను అభ్యర్థులుగా ఎమ్మెల్యే ప్రకటించారు.

**- కల్లూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు..**

కల్లూరు మున్సిపాలిటీ లోని 20 వార్డుల లలో పోటీ చేస్తున్నకాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థుల కు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మంగళవారం బీఫాం లు అందజేశారు. ఒకటో వార్డు జిల్లెలస్వాతి,2 వార్డ్ బిరవల్లి మాధవరావు,3 వార్డ్ దాసరి వెంకటేశ్వర్లు,4 వార్డు భూక్య రాంబాబు 5 వార్డ్ శీలం కోటేశ్వరి 6 వార్డు బానోతు మారోని 7 వార్డు ధరావత్ మోహన్ నాయక్, 8 వార్డు లక్కినేని సతీష్,9 వార్డు కళ్యాణపు కృష్ణకుమారి, 10 వార్డు పెద్ద బోయిన లక్ష్మి ౣ నరసింహారావు, 11 వార్డు కృష్ణం శెట్టి లక్ష్మి ౣ, 12 వార్డు షేక్ ఉస్మాన్, 13 వార్డు కుసునూరు లక్ష్మి ౣ, 14 వార్డు షేక్ జేబురునిషా బేగం, 15 వార్డ్ యాస నాగమణి,16, వార్డ్ దామాల రాజు, 17వార్డు ఏమో విజయలక్ష్మి ౣ,18 దోసపాటి శ్రీనివాసరావు, 19 వార్డు ఖమ్మంపాటి రాధా వీరస్వామి, 20 గుండ్ల పుల్లారావు లను కాంగ్రెస్ పార్టీ ఖరార్ చేసింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, ఏఎంసీ చైర్మన్ నీరజ చౌదరి తదితరులు పాల్గొన్నారు.




# సత్తుపల్లి బరిలో యువత, విద్యావంతులకే పెద్ద పీట...

**- బిజెపి నేత నంబూరి...**

సత్తుపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



నియోజకవర్గ పరిధిలోఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల బరిలో సత్తుపల్లిలోనిలిచిన 22, మందికి, కల్లూరు మున్సిపాలిటీలోని 17, మంది భాజపా అభ్యర్థులకు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు మంగళవారం బి ఫారంలు అందజేశారు .అనంతరం భాజాపా అభ్యర్థులు రాజీవ్ నగర్ అభ్యర్థి ఆచంట తులసి, ఎన్టీఆర్ కాలనీ అభ్యర్థి మేరుగు లక్ష్మి లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నంబూరి మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపల్ బరిలో భాజాపా ఈసారి యువత విద్యావంతులకే పెద్దపీట వేసిందని గత బిఆర్ఎస్ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాల నిరక్ష ్యంల్ల కారణంగా సత్తుపల్లిలో అభివృద్ధి కుంటుపడిందని, సింగరేణి సేఫ్ నిధులు సైతం కొందరి జేబులు నింపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు భాజపాకు అవకాశం కల్పిస్తే సత్తుపల్లి లో అధికార పార్టీ నిరక్ష ్యంల్ల కారణంగా నిర్మించి నిరుపయోగంగా ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని అందుబాటులో లోకి తెస్తామని, సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ ప్రభావంతో కూలిపోతున్న ఇంటి పైకప్పులకు శాశ్వత పరిష్కారాన్ని అందిస్తామని, ప్రజల తాగునీరు సమస్య పరిష్కారానికి ప్రతి వార్డ్ లో మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామని నంబూరి హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓటు వేసినప్పటికీ ప్రజల సమస్యల్ని గాలికి వదిలేసాయనికనుక ఈసారి భాజపా వైపు ప్రజలు చూపు ఉన్నదని ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పించినట్లయితే దేశాన్ని అగ్రపాదన నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి ఫలాలను సత్తుపల్లి ప్రజలకు అందేలా చూస్తామని నంబూరి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ణి వీరంరాజు, సుదర్శన్ మిశ్రా జిల్లా కార్యదర్శి నాగ సురేందర్ రెడ్డి,ప్రభారీ పడిగల మధు, పట్టణ అధ్యక్షులు బానవత్ విజయ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేష్, నాగస్వామి, లక్షీ ౣనారాయణ, శేషగిరి తదితరులుపాల్గొన్నారు.

# 15వ వార్డులో బీజేపీ విస్తృత పర్యటన....

**- నాగ మోనిక గెలుపు కోసం ప్రచారం...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** సత్తుపల్లి పట్టణంలోని 15వ వార్డులో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్న నాగ మోనిక గెలుపు కోసం బీజేపీ నాయకులు మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో ఇంటింటా పర్యటిస్తూ ప్రజలను కలుసుకుని, కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలను,చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తున్నారు. అలాగే సత్తుపల్లి అభివృద్ధికి భవిష్యత్తులో బీజేపీ తీసుకోనున్న చర్యలు, విధానాలు, ప్రణాళికలను ప్రజలకు వివరించారు. బీజేపీ పాలనలో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ఓటర్లు పుష్పం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని నాగ మోనిక ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, ఉపాధ్యక్షులు భాస్కర్ని వీరంరాజు, డాక్టర్ పెద్దిరాజు, బీజేపీ పట్టణ అధ్యక్షులు భానోత్ విజయ్, పాలకొల్లు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మంద శివ, తెనాలి అశోక్ కార్తీక్, యాదవ్ వంశీ, మంద సందీప్, మండల కార్యదర్శి సాయి వర్ధన్, యశ్వంత్, అలేఖ్య, అక్షయ తదితరులు పాల్గొన్నారు.



# కూసుమంచిలో విచ్చలవిడిగా మట్టిదందా..

**అనుమతులు అంటే కష్టం...**

**అంతా మాఇష్టం అంటున్న మాఫియాలోయలను తలపిస్తున్న ప్రభుత్వ భూములు**

**చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ సిబ్బంది**

**మైనింగ్ అధికారులు ఉన్నట్లా..? లేనట్లా..?**

**టిప్పర్లు, మానూలలో నిత్యం తోలకాలునిమ్మకు నీరెత్తినట్లు పోలీసుల తీరు..?**

**బొందలగడ్డలుగా మారుతున్న గుట్టలు..**

**తక్షణమే చర్యలు తీసుకోవాలంటున్న మండలవాసులు**

*కూసుమంచి, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలో మట్టి దందా యథేచ్ఛగా కొనసాగుతుంది. ట్రాక్టర్లు, జేసీబీలతో కాకుండా మమ్ముల్ని ఎవరూ ఏమీ చేయలేరు...అనుకున్నారో ఏమో..ఏకంగా టిప్పర్లు, మానూలు, ప్రొక్లెయినర్లతో గుట్టలను లోయలుగా మారుస్తున్నారు. ఇదేమని అడిగే వారు లేకపోవడంతో ఆడింది ఆట..పాడిందే పాటగా దందా విలసిల్లుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ దందా అంతా సాక్షాత్తు పోలీస్ స్టేషన్ ఎదురుగా పొద్దస్తమానం జరగడం ఇక్కడ ప్రత్యేకత..కనీసం టిప్పర్లను, మానూ (లారీలను) ఆపిన నాథుడే ఉండకపోవడం ఇక్కడ దందాకు ఎవరు ఎంత సహకరిస్తున్నారో అద్దం పడుతుంది. కళ్లముందునుంచే సహజసంపద తరలిస్తుంటే కనీసం ఆ మట్టి తరలిస్తున్న వాహనాలను ఆపేందుకు సంబంధిత అధికారులు ఎందుకు సందేహం వ్యక్తం చేస్తున్నారో అర్థం కాని, అంతుచిక్కని ప్రశ్న...

**లోయలుగా మారుతున్న గుట్టలు.**

.మట్టిదందా మాఫియా చేతిలో గుట్టలు సైతం లోయలుగా మారుతున్నా రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం, మైనింగ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఆంతర్యం ఏంమిటని..? మండలప్రజలు సాక్షాత్తు మండలకేంద్రంలో కొలువైన శివయ్య సాక్షి గా ప్రశ్నిస్తున్నారు. అక్రమార్కులకు అండగా ప్రభుత్వ జీతం తీసుకుంటున్న అధికారులే అండదండగా ఉంటున్నారనే అనుమానాలు బలపడడానికి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేనట్లు గుసగుసలు వినపడుతున్నాయి.

**నిత్యకళ్యాణంగా కొనసాగింపు..**

ప్రతిరోజు తెల్లవారుజామునుంచే మట్టి తరలిస్తున్నా పోలీసులు, రెవెన్యూ, మైనింగ్, రవాణా అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని మండలప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కాలంలో భక్తరామదాసు కాలువ కట్ట మట్టి అక్రమంగా తరలిస్తున్న జేసీబీ, టిప్పర్ పై సంబంధిత ఏఈ ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు తమ కళ్లముందే నిత్యం జరుగుతున్న దందాకు ఎందుకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని ప్రశ్ని స్తున్నారు.

**అడ్డుకున్న అధికారులు..**

కూసుమంచి కేంద్రంలో జరుగుతున్న మట్టి దందాపై సోషల్ మీడియా వేదికగా మంగళవారం ప్రచారం జరగడంతో రెవెన్యూ అధికారులు తహసీల్దార్ రవికుమార్, ఆర్ఐ జ్యోతి వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేసి ఘటనాస్థలానికి చేరుకుని మట్టి తరలిస్తున్న వారిని ప్రశ్నించగా తాము తమ పట్టాభూమినుంచి మట్టి తరలిస్తున్నామని సమాధానం చెప్పడంతో పట్టాభూమి అయినా ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించిన తరువాతనే తరలించాలని తోలకాలు అప్పటివరకు నిలిపివేయాలని హెచ్చరించి నిలుపుదల చేయడం కొసమెరుపు





## పెన్షనర్ ల కనీస పెన్షన్ ను రూ.9వేలు ఇవ్వాలి

**నిరసన సమ్మెను జయప్రదం చేయండి**

**తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ నాగేశ్వరరావు వెల్లడి**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

పెన్షనర్ ల కనీస పెన్షన్ ను రూ.9వేలు ఇవ్వాలని, అర్హత కలిగిన పెన్షనర్ లు అందరికీ హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ సమావేశండివిజన్ కమిటీ అధ్యక్షులుఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ నాగేశ్వరరావు మాట్లాడుతూ పెన్షనర్లకు వారి జీవిత భాగస్వామికి ఉచిత వైద్య సౌకర్యాలు అందించాలని, నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందించాలని, 2014 ఈ 609 ద్వారా చేసిన పెన్షన్ వ్యతిరేక తీర్మానాలను రద్దు చేయాలని చెప్పారు. అలాగే, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం పక్లేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా ఈనెల 9,10,11 వ తేదీలలో ఈపీఎస్ పెన్షనర్ లు మూడు రోజుల పాటు దేశవ్యాప్త నిరసన సమ్మెను చేపట్టనున్నారని ఆయన చెప్పారు. దీంట్లో భాగంగా ఖమ్మం నగరం లోని ఈపీఎఫ్ కార్యాలయం వద్ద జరుగు నిరసన ధర్నా కార్యక్రమంలో పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి ఏడు నూతల రవికుమార్, ఉపాధ్యక్షులు నెల్లూరి వీరబాబు,జిల్లా కార్యదర్శి కె.వెంకట రామారావు, పాలేరు డివిజన్ గౌరవాధ్యక్షులు వల్లంచట్ల భాస్కరరావు, కార్యదర్శి చిట్ల భాస్కర్ రెడ్డి, అధ్యక్షులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్ , కోశాధికారి దాసరి స్వామినాథం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ సాయి హైబ్రిడ్ సీడ్స్ తో అధిక లాభాలు...

**మిరపలో మంచి ఫలితాలు ఇస్తున్న ఎస్ఎల్ఆర్ 369 రకం సీడ్స్**

**ఫీల్డ్ విజిట్ చేసి సంతృప్తి వ్యక్తం చేసిన కంపెనీ ప్రతినిధులు...**

*తిరుమలాయపాలెం, జనవరి 03(ప్రభాత వార్త)*

హైదరాబాదు కు చెందిన శ్రీ సాయి హైబ్రిడ్ సీడ్స్ అధిక దిగబడలు వస్తున్నాయని తాళ్లవుకల్ గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తిరుమలాయపాలెం మండలంతో పాటు మరిపెడ మండలంలో తాళ్లవుకల్ గ్రామానికి చెందిన కారింగుల శ్రీను అనే రైతు శ్రీ సాయి హైబ్రిడ్ సీడ్స్ హైదరాబాద్ వారి నుండి ఎస్ఎల్ఆర్369 మిరప విత్తనాలు ఉపయోగించి సాగు చేసి అద్భుతమైన దిగుబడి సాధించారు.సోమవారం ఆ కంపెనీ విత్తనాలు అందించిన ఖమ్మం పట్టణానికి చెందిన సాయి కృష్ణ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ వారు కంపెనీ ప్రతి నిధులతో కలిసి గ్రామంలో ఫీల్డ్ విజిట్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో పై రకం విత్తనాలతో మిరప సాగు చేసిన రైతు మాట్లాడుతూ పూత, కాయలు విపరీతంగా వచ్చాయని, అధిక దిగుబడికి భరోసా ఉందని అన్నారు. శ్రీ సాయి హైబ్రిడ్ సీడ్స్ హైదరాబాద్ వారి ఈ రకాలు రైతులకు అధిక లాభాలు తెచ్చిపెడుతు న్నాయని డిస్ట్రిబ్యూటర్ సాయి కృష్ణ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ వారు ప్రకటిం చారు. ఈ సందర్భంగా వారు మిరప చేనులో ప్రకటన బోర్డు ఏర్పాటుచేసి రైతులకు సమాచారం అందేలా చేశారు. రైతులు అధిక దిగుబడి కోసం ఇటువంటి అధునాతన హైబ్రిడ్ రకాలను ఎంచు కోవడం ద్వారా లాభాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ మేనేజర్ పుల్లా రావు, ఎగ్జిక్యూటివ్ భాస్కర్, తానంచర్ల, మామిళ్ళ మడవ, అజ్మీర తండా, వెంకంపాడు, రూప్ సింగ్ తండా రైతులు పాల్గొన్నారు.






## అన్ని రకాల ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు..

**వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించాలి**

**వాహనాలను అకస్మిక తనిఖీ చేసిన పోలీసులు**

**సింగరేణి సీఐ నునావత్ సాగర్**

*కారేపల్లి ఫిబ్రవరి3 ప్రభాతవార్త:*

వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలతో వాహనాలను నడపాలని అలాగే ఇప్పటికే వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించాలని సింగరేణి సీఐ నునావత్ సా గర్ అన్నారు.మంగళవారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో సింగరేణి సీఐ నునావత్ సా గర్,ఎస్ఐ బైరు గోపి ఆధ్వర్యంలో అన్ని రకాల వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇసుక తరలిస్తున్న లారీలను తనిఖీ చేయగా ఇప్పటికే పెండింగ్ లో ఉన్న చాలానాలను సంబంధిత లారీ యజమానులచే కట్టించారు. ఈ సందర్భంగా సిఐ సాగర్ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ తో పాటు ఆర్ సి,పొల్యూషన్ దృవపత్రాలు బండి వెంట ఉంచుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా డ్రైవర్ వద్ద ఉండాలన్నారు.ఎలాంటి దృపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే సంబంధిత వాహనాన్ని సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై బైరు గోపి,పోలీస్ సిబ్బంది శంకర్,శ్రీకాంత్,కిరణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇచ్చిన ఆశా కార్యకర్తలు

*కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎన్.చందన కు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలుమంగళవారం సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీ నర్ బి.శ్రీను, ఆశ వర్కర్ల యూనియన్ బాధ్యులు కొర్ర నీలా, హట్కర్ బుజ్జి మా ట్లాడుతూ దేశంలో రాచరిక పాలన కొన సాగుతుందని ఆరోపించారు.ప్రధాని మోడీ తీసుకొచ్చిన చట్టాలను రద్దు చే యాలని,పాత చట్టాలను కొనసాగించాల ని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు పూర్తిగా మద్దతు ఉం టుందని మిగతా సంఘాలు కూడా ఈ సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పుష్ప, రేఖ,శాంతి,ఆరోగ్యం,మణి తదితరులు పాల్గొన్నారు.



# తీర్థాల జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహాశివరాత్రి**

**తీర్థాల జాతర నిర్వహణ**

**పారిశుధ్య నిర్వహణను ప్రాధాన్యతగా తీసుకోవాలి**

**భక్తుల కోసం అవసరమైన మేర సహాయక కేంద్రాలు ఏర్పాటు**

**మహాశివరాత్రి సందర్భంగా తీర్థాలలో నిర్వహించు జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఫిబ్రవరి 03, ప్రభాత వార్త :**
ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంగళవారం తీర్థాల మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా తీర్థాలలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధ మయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మహాశివరాత్రి సందర్భంగా దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉందని, గతం కంటే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని, మండల పంచాయతీ అధికారి పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షి ంచాలని కలెక్టర్ అన్నారు. తగినంత బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలన్నారు. జాతర సమయంలో, జాతర తర్వాత పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా ఉన్న 30 టాయిలెట్స్ బ్లాకులను రన్నింగ్ వాటర్ తో సహా అందుబాటులో ఉంచాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. తీర్దాల దేవాలయం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా అవసరమైన మేర బస్సుల సంఖ్య పెంచాలని, రద్దీగా ఉండే రూట్లలో అదనంగా బస్సులు నడపాలన్నారు. దేవస్థానం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, స్నాన ఘట్టాల వద్ద రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ సూచించారు. జాతర సందర్భంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వైద్య శిబిరంలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బందినీ సరిపోను ఓఆర్ఎస్, అత్యవసర మందులతో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. రెండు 108 వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజన్ కావాల్సిన పరికరాలు, సిబ్బందితో జాతరలో అందుబాటులో ఉంచాలన్నారు. పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది సహాయ సహకారంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు కలకుండా అవసరమైన మేర సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని, తప్పిపోయిన, భక్తులకు సూచనలకు మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటుచేయాలని అన్నారు. మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాతరలో వసతుల కల్పనకు కలెక్టరేట్ నుండి 10 లక్షల రూపాయల చెక్కును ఆలయ ఏవో కు కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, తీర్థాల ఆలయ ఏవో కె. వేణుగోపాల్, విద్యుత్ డి ఇ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త**



ఖమ్మం జిల్లాలో యూరియా పంపిణీ ఫర్టిలైజర్ యాప్ ద్వారా విజయవంతంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనవరి, 29వ తేదీ నుండి యూరియా పంపిణి యాప్ ద్వారా జరుగుతుందని, ఈ వారం రోజుల్లో 25252 మంది రైతులు 108721 యూరియా సంచులను యాప్ ద్వారా బుక్ చేసుకున్నారని, 87350 సంచులను కొనుగోలు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంట రకమును బట్టి, వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ వద్ద అయినా, ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చని అన్నారు. ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుందని, మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వారు, కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ తెలిపారు. కౌలుదారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారో వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చని, అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుందని అన్నారు. ఈ యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి, అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తి ని నియమించడం జరుగుతుందని లేదా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి రైతులకు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. రైతులందరూ ఈ యాప్ ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

డీలర్లు, సహకార సంఘాల వారు యాప్ లో మాత్రమే యూరియా అమ్మకాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతులు తమ యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో యాప్ ను ప్లే స్టోర్లో సులభంగా డౌన్లోడ్ చేసుకోవచ్చని, తద్వారా రైతులు ఏ విధమైన ఆందోళన, శ్రమ లేకుండా తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకొని యూరియా కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. యాప్ అందుబాటులోకి రావడం ద్వారా జిల్లాలో ఏ ప్రాంతంలో ఎంత యూరియా అందుబాటులో ఉందనే సమాచారం రైతులందరికీ తెలియటం వల్ల రైతులు తమ ఇంటి వద్ద నుండే యూరియా ను బుక్ చేసుకొని 24 గంటల్లో కొనుగోలు చేస్తున్నారన్నారు. యాప్ తో క్యూ లైన్ లలో నిలబడే అవసరం లేదని, సమయం ఆదా అవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మల్బరి సాగుతో మరింత ఆదాయం...

**2 ఎకరాల లో 5 నుండి 7 లక్షల వరకు నికర ఆదాయం**

**గ్రామీణ రైతులకు పట్టు పరిశ్రమ ఒక కుటీర పరిశ్రమ**

**జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జంగ కిషోర్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**
జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే సన్న, చిన్న కారు, మధ్యతరగతి, పేద రైతులకు మల్బరీ సాగు ఎంతో లాభదాయకం అని, 2 ఎకరాల మల్బరీ సాగుతో 5 లక్షల నుండి 7 లక్షల వరకు నికర ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జంగ కిషోర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఈ పరిశ్రమలో 60 శాతం కంటే ఎక్కువ స్త్రీ భాగస్వామ్యం కలిగి కుటుంబ సభ్యులందరికీ మంచి ఉపాధిని కలిగిస్తుందని, ఈ పరిశ్రమ ద్వారా నిరుపేద రైతులకు మరియు యువతకు ఆదాయ బారోస కల్పిస్తూ తక్కువ పెట్టుబడితో ఆవర్తక ఆదాయం కల్పిస్తుందన్నారు. ఒక ఎకరం మల్బరీ తోట ద్వారా సంవత్సరం పొడుగునా ఉపాధి లభిస్తుందని, మల్బరీ బహువార్షిక పంట, తక్కువ నీటి వసతితో ఎక్కువ లాభం అందించగల పరిశ్రమ అన్నారు. జిల్లాలో పట్టు పరిశ్రమ చేపట్టుటకు అనువు...భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పట్టు పరిశ్రమ చేపట్టుటకు అనువైన వాతావరణం , భూసాంద్రత కలిగి మల్బరి సాగుచేయుటకు అనువైనది. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 95 ఎకరాల మల్బరీ సాగు విస్తీర్ణం లో ఉన్నదని, దుమ్ముగూడెం, అశ్వాపురం, మణుగూరు, బుర్గంపహాడ్, పాల్వంచ, ములకలపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట మండలాలో మల్బరీ సాగుచేయుట జరుగుతుందన్నారు. మల్బరీ పంట అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకొని పెరుగుతుందని, ఒక ఎకరం మల్బరీ సాగునకు కావలసిన 5,500 నారు మొక్కలను 3ఖ్లి3ఖి సాళ్ళ పద్దతిలో నాటుకోవాలన్నారు. అధిక దిగుబడినిచ్చే వి1, ఎస్5 రకాల మొక్కలను జూన్ నెలలో నాటుకొని, 7 రోజులలోపు కలుపు తీసుకోవాలి తగుమోతాదులో పశువుల ఎరువు వేసుకోవాలని చెప్పారు. భూసారం కోసం పశువుల ఎరువు...భుసార పరిరక్షణ కొరకు పశువుల ఎరువు 8 టన్నులు సంవత్సరం 4 విడతలుగా వేయాలని, చాకీ తోట అయితే 16 టన్నులు సంవత్సరం 4 విడతలుగా వేయాలని, కంపోస్టు ఎరువు మల్బరీ తోటకు వేయడం చాలా శ్రేష్టం అని, ఈ పరిశ్రమ ద్వారా ప్రతి నెల ఆదాయాన్ని పొందేందుకు వీలుంటుందని, ఏడాదికి కనీసం 5 నుండి 10 పంటలు తీయడం సుసాధ్యమేనని, మల్బరీ తోటను రెండు మూడు భాగాలుగా విభజించి సంవత్సరం నకు 10 నుండి 11 పంటలు తీసుకోవచ్చునని అన్నారు.

ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం సబ్సిడీఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం సబ్సిడీ, జిసి రైతులకు 75 శాతం సబ్సిడీ ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ ద్వారా అందించబడునని, ఒక ఎకరం మల్బరీకి అవసమైన పట్టు గ్రుడ్లను దాకీ సెంటర్ల నుండి రూ.450/ (100 గ్రుడ్లకు) చెల్లించి పొందవచ్చున్నారు. మల్బరీ పంట కాలం పట్టు గ్రుడ్లు పొదిగిన రోజునుండి 30 రోజులు మాత్రమే అని, మల్బరీ పట్టు గూళ్లను (కాయలను) 6వ రోజు నుండి 9 రోజులలోపు తరలించాలన్నారు. ప్రభుత్వ పట్టు గూళ్ల విక్రయా కేంద్రం, జనగాం, సికింద్రాబాద్ నందు విక్రయం చేయాలి. ఎకరానికి వంద కేజీల వరకు ఉత్పత్తిరైతులు వేసే ఒక ఎకరం పంటకు 75 నుండి 100 కేజీలను ఉత్పత్తి చేయవచ్చును. ప్రస్తుతం పట్టు గూళ్ల మార్కెట్ 500 700 వరకు ఒక కేజీ ఉంది. ఒక ఎకరం మల్బరీ సాగుచేయుట ద్వారా సంవత్సరానికి రూ. 5,00,000 నుండి 7,00,000 నికర ఆదాయం పొందవచ్చును. మల్బరీ రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించుటకు మండల సాంకేతిక సిబ్బంది అందుబాటులో ఉంటారు. కావున రైతులు గమనించి ఈ పట్టు పరిశ్రమ చేపట్టి అధిక లాభాలు పొందవచ్చును.

## మత్స్యరైతులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి..

**కూసుమంచి, ఫిబ్రవరి3 (ప్రభాతవార్త) :**

మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు, మత్స్య రైతులకు జరుగుతున్న "బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు " అను అంశంపై 3రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం మొదటి రోజు మంగళవారం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు హాజరైనట్లు పాలేరు మత్స్యపరిశోధన స్థానం అధిపతి డాక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బానోతు నాగులు నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ మత్స్య రైతులు ఆక్వాకల్చర్ రంగంలో ముందుకు రాణించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సబ్సిడీ పథకాలతో పాటు బ్యాంకులలో రైతులకు ఉండే వివిధ పథకాలు, లోన్లను కూడా ఉపయోగించుకొని ఆక్వా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సీనియర్ మత్స్య శాస్త్రవేత్త, అధిపతి మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..ఈ మూడు రోజులు ఈ బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు అను శిక్షణ కార్యక్రమంలో మా మత్స్య శాస్త్రవేత్తలు రైతులకు ఫ్లాక్ తయారీ, లాభనష్టాలు, ఉపయోగాలు, ఫీడింగు, నీటి నాణ్యత, వ్యాధుల గురించి సంక్షి ప్తంగా వివరిస్తారని, క్షేత్రస్థాయిలో బయోఫ్లాక్ విధానాన్ని చూపిస్తారని తెలిపారు. యంగ్ ప్రొఫెషనల్ కుమారి బానోతు దివ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు స్థితిగతుల గురించి మత్స్యకారులకు, రైతులకు మత్స్య రైతులకు సంక్షి ప్తంగా వివరించారు. బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, పాలేరు మాట్లాడుతూ..బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు చేపట్టడానికి కావలసిన నీటి నాణ్యత ప్రమాణాలు అయినటువంటి పీహెచ్, డీఓ (ప్రాణవాయువు), అమ్మోనియా, నైట్రైట్, నీటి కాఠిణ్యత, ఆల్కలినిటీ మొదలగు నీటి నాణ్యత ప్రమాణాల సగటు మోతాదుల గురించి, వాటి మేనేజ్మెంట్ గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో బయోఫ్లాక్ నుంచి వాటర్ శాంపుల్స్ కలెక్ట్ చేసి వారి స్వహస్తాలతో కిట్స్ ద్వారా వాటర్ క్వాలిటీ పారామీటర్స్ ను నిర్ధారించారు. పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ..బయో ఫ్లాక్ విధానంలో చేపల సాగు చేపట్టేటప్పుడు స్థల ఎంపిక గురించి ఫ్లాక్ తయారీ కోసం వాడే వివిధ రకాల ముడి పదార్థాలు గురించి, ఫ్లాక్ తయారీలో తీసుకోవలసిన మెలకువల గురించి, మేత పోషక విలువలు, మేత యాజమాన్యం గురించి మత్స్య రైతులకు సంక్షి ప్తంగా వివరించారు. కార్యక్రమంలో కుమారి బానోతు దివ్య, డాక్టర్ కె. అరుణ్ కుమార్, సిగ నాగరాజు (యంగ్ ప్రొఫెషనల్స్)



## డిఫెన్స్ ఉద్యోగాలు "తేజ"మయం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

డిఫెన్స్ రంగంలో తమ విద్యా సంస్థ నుండి 30 మంది విద్యార్థులు ఎన్నికయ్యారని తేజస్ విద్య సంస్థల చైర్మెన్ సతీష్ రావు ఒక ప్రకటనలో




మంగళవారం తెలిపారు. ఇండియన్ నేవీకి 15 మంది, జీడీలో వివిధ విభాగాలకు 15 మంది విద్యార్థులు ఎన్నికయ్యారన్నారు. ఫిబ్రవరి లో ఉద్యోగంలో రిపోర్టింగ్ చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రతీ సంవత్సరం తమ సంస్థ నుండి ఉద్యోగాలు సాధించే విద్యార్థుల సంఖ్య పెరగడం ఆనందంగా ఉందన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి విద్యార్థినిలకు కూడా డిఫెన్స్ కోచింగ్ మొదలుపెడుతున్నట్టు చెప్పారు. హైద్రాబాద్ శ్రీచైతన్య విద్యా సంస్థ భాగస్వామ్యంతో ఐఐటీ, జేఈఈ విద్యార్థుల కోసం ఎలవేట్ కార్యక్రమం ప్రారంభించామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బాగా చదువుకో బహుమతి గెలుచుకో

**కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగ ళవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వ ర్యంలో చదువుకో తెలంగాణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.బాగా చదవండి రూ.2.2 కోట్ల బహుమతి పొందండి అంటూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ పదో తరగతిలో రాష్ట్రంలో మొదటి ర్యాంకు వారికి రూ.5 లక్షలు,రెండో స్థానంలో నిలి చిన వారికి రూ.3 లక్షలు, 119 నియోజక వర్గాల్లో టాపర్లకు రూ.లక్ష, 612 మండ లాల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థు లకు రూ.10 వేల చొప్పున బహుమతి అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి జి.శంకర్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూ రెన్స్ కంపెనీ రీజనల్ మేనేజర్ గంగయ్య, బ్రాంచ్ మేనేజర్ భూపతి,సంపత్ కుమా ర్,ఆఫీస్ అసిస్టెంట్ నునవత్ కృష్ణ,ఏజెం ట్ బొమ్మగాని శ్రీనివాస్ రావు,ఉపాధ్యా యులు,విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.



## మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయం

### యువజన నాయకులు పుచ్చకాయల ఉదయ్ కిరణ్

**కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

ప్రతిష్టాత్మకంగా జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామానికి చెంది న బిఆర్ఎస్ యువజన నాయకులు,మ హబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గం పరిధిలోని మరిపెడ బంగ్లా మున్సి పాలిటీ ఇంచార్జ్ పుచ్చకాయల ఉదయ్ కిరణ్ స్పష్టం చేశారు.మంగళవారం ఆ మున్సిపాలిటీలో పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి రెడ్యానాయక్ ఆదేశాల మేరకు పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షి స్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇన్చార్జి బాధ్యతలు అప్పగించినందుకు పుచ్చకా యల ఉదయ్ కిరణ్ వారికి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు సైనికుల పనిచేయడం జరుగుతుం దని స్పష్టం చేశారు.మరిపెడ బంగ్లా మున్సిపాలిటీ ఇన్చార్జిలుగా తనతోపాటు కారేపల్లి మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు, జడల కళ్యాణ్,ఖమ్మం నగరం కు చెందిన లింగన బోయిన సతీష్, ఉమా శంకర్ లు వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. పార్టీ గెలుపే లక్ష్యంగా ఇన్చార్జులుగా బాధ్యతలు అప్పగించిన తామంతా అలుపు ఎరగకుండా సైనికులా కృషి చేస్తున్నట్టు వెల్లడించారు.



## ఆన్లైన్ లో స్టాక్ ఫుల్.. దుకాణంలో స్టాక్ నిల్

### ఎరువుల దుకాణం ఎదుట రైతులు ఆందోళన..

**మానకొండూర్, ప్రభాతవార్త,**

మండలంలోని అన్నారం గ్రామంలో ఎరువుల దుకాణం ఎదుట మండల రైతులు యూరియా కోసం మంగళవారం ఆందోళన చేపట్టారు. మండలంలోని వేగురుపల్లి, అన్నారం, లక్షీ ్మపూర్, లలితాపూర్, రాఘవపూర్, గ్రామాలకు చెందిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యూరియా కోసం ఆన్లైన్ యాప్ ద్వారా అన్నారం గ్రామంలోని ఓ ప్రైవేట్ ఎరువుల దుకాణాన్ని ఎంపిక చేసుకొని యూరియాను ఆన్లైన్లో బుకింగ్ చేసుకున్నారు. అనంతరం పలు గ్రామాల రైతులు తమ వాహనాలపై యూరియా కోసం అన్నారం ఎరుల దుకాణం వద్దకు వెళ్లగా ఆ షాప్ యజమాని దుకాణాన్ని మూసుకొని వెళ్లిపోయాడు. దీంతో రైతులు షాప్ ఎదుట గంటపాటు ఆందోళన చేపట్టారు. ఆన్లైన్ యాప్ ద్వారా రైతుల అందరం యూరియా బుక్ చేసుకుంటే ప్రవేట్ ఎరువుల దుకాణంలో యూరియా బస్తాలు లేవని, షాప్ యజమాని షాపును మూసుకొని వెళ్ళిపోయాడని, ఆన్లైన్ లో యూరియా స్టాక్ ఫుల్ గా ఉన్నట్లు చూపిస్తుందని, బుకింగ్ చేసుకుంటే షాప్ లో ఎరువులు లేవని ఆందోళన చేపట్టారు. ఇదే విషయమై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డిని ప్రభాత వార్త వివరణ కోరగా ఆన్లైన్ యాప్ లో సాంకేతిక లోపం వలన అన్నారం ఎరువుల దుకాణంలో యూరియా స్టాక్ ఉన్నట్లు చూపించడం జరిగిందన్నారు. షాప్ యజమాని తప్పిదం వల్ల ఇలా జరిగిందని సమాధానం ఇచ్చారు. రైతులు ఆందోళన చెందవద్దన్నారు.



## బీఆర్ఎస్ కోవర్టులకే కాంగ్రెస్ టికెట్లా ..?

### -కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలికి బీ- ఫామ్ నిరాకరణతో కంటనీరు పెట్టిన మహిళలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త :**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీలో సంవత్సరాల తరబడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దళిత బిడ్డగా సేవలు అందించినప్పటికి కాంగ్రెస్ పార్టీ అధినాయకులు నేను ఒక దళిత బిడ్డనని, నా దగ్గర డబ్బు లేదని, బీ -ఫామ్ ఇవ్వకపోవడం పట్ల పట్టణానికి చెందిన మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వేముల పుష్పలత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అప్సర్ విలేకర్ల సమావేశంలో కంటతడి పెట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవలు చేసిన, జెండాలు మోసిన, క్రమశిక్షణగా ఉన్న కార్యకర్తలను అణగతొక్కి ధనబలం, అంగబలం, రాజకీయ బలం ఉన్న వారికి బీఆర్ఎస్ పార్టీ నుంచి తరలి వచ్చిన ఇన్ఫార్మర్లకు, బీ -ఫామ్లు ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ బీ -ఫామ్లు లభించని ఆశావహులు కాంగ్రెస్ పార్టీ నేతల తీరుపై మండిపడ్డారు. ఇంతకాలంగా కాంగ్రెస్ పార్టీకు విధేయులుగా ఉండి, చిత్తశుద్ధితో పనిచేసినప్పటికి పార్టీ మమ్మల్ని దూరం చేసుకుందని,వారి దృష్టిలో మేము చేసిన తప్పు ఒకటేనని, రాష్ట్ర ఎమ్మెల్సీ, పీసీసీ ఉపాధ్యక్షుడు బల్మూరు వెంకట్ హుజురాబాద్కు వచ్చినప్పుడు ఆయనకు స్వాగతం పలికి ఆయన శాలువా కప్పడమే మేము చేసిన పాపమని, నేతల మధ్య ఉన్న వైశమ్యాలను మనస్సులో పెట్టుకుని, ఆవులు, ఆవులు పొట్లాడి లేగల కాళ్ళు విరిచినట్లుగా ఈ రోజు బీ -ఫామ్ ఇవ్వకుండా, మేము దళితులం అయినందుకే మమ్మల్ని అణగతొక్కుతున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చుకున్న వారికి బీ -ఫామ్లను అమ్ముకున్నారని అన్నారు. తాము ఇండిపెండెంట్లుగా పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో మా సత్తా చూపిస్తామని, అప్పుడే మేము గెలిచి రాష్ట్ర పీసీసీ అధిష్టానం వద్దకు వెళ్ళి మళ్ళీ పార్టీలోకి వచ్చేలా కృషి చేస్తామని, వారు తెగేసి చెప్పారు. ఈ విలేకర్ల సమావేశంలో బీ -ఫామ్లు లభించని ఆశావహులు బండ తిరుమల, కుర్ర శ్రీనివాస్, కుడికాల శ్రీనివాస్, మహ్మద్ కౌశిక్, గోస్కుల కిరణ్, సాధిక్పాషాతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సున్నం రాజయ్య నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించండి...

**- సర్పంచ్ పూనెం కృష్ణకు టీఏజిఎస్ వినతి...**



భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణం సున్నం రాజయ్య నగర్ (పాల కేంద్రం) నందు ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలనితెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సోయం జోగారావు, కుంజా శ్రీనివాస్ లు మాట్లాడుతూ చర్ల రోడ్డులోని సున్నం రాజయ్య నగర్ నందు కరెంటు స్తంభాలు, వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజనులు అత్యధిక కుటుంబాలు నివాసం ఉంటున్న ప్రాంతమని ఇక్కడ అనేక సమస్యలు ఉన్నాయని ఆదివాసీల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా సమస్యల పరిష్కారానికి సర్పంచ్ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సోయం గంగా ,కుంజా వెంకట నరసమ్మ ,కూర ముత్తమ్మ, జలకం శిరీష,సోయం జ్యోతి, జోడి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో లా కళాశాల మంజూరు చేయాలి

**- రెండవ రోజు కొనసాగిన రిలే దీక్షలు**



భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :
భద్రాచలంలో లా కళాశాల మంజూరు చేయాలనే డిమాండ్‌తో చేపట్టిన రిలే దీక్షలు రెండవ రోజు కొనసాగాయి. ఈ దీక్షలు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ఎదుట ఉన్న ధర్నా చౌక్‌లో జరుగుతుండగా... విద్యార్థులు, న్యాయవాదులు, యువజన సంఘాలు మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాన్ని వెంటనే స్పందించి భద్రాచలానికి లా కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం గిరిజన, వెనుకబడిన ప్రాంతం కావడంతో న్యాయ విద్యకు అవకాశం కల్పించడం ఎంతో అవసరమని, లా కళాశాల ఏర్పాటుతో స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని వక్తలు పేర్కొన్నారు. డిమాండ్ నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని స్థానిక గిరిజన ఎమ్మెల్యే కూడా ఆదివాసులను దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క సమస్యను అసెంబ్లీ అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు . దీక్షలకు మాల మహా నాడు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మద్దతు తెలిపాడు. ఈ కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్రకన్వీనర్ సొందే వీరయ్య, చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్,పాయం సన్యాసి, సున్నం సుబ్బయ్య ,కారం సుధ,క్నార లక్ష్మి మ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**- సిఐటియు ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్లకు ఆశా వర్కర్ల సమ్మె నోటీసు**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మిక్కులతా పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి గిరగాని పద్మ పిలుపునిచ్చారు ఈ మేరకు దుమ్ముగూడెం పి హెచ్ సి లలో పనిచేస్తున్న ఆశా వర్కర్లతో కలిసి మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసును ఆమె అందజేశారు అనంతరం పద్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు సంఘాలు పెట్టుకునే హక్కు భద్రత లేకుండా పోతుందని ఆమె దుయ్యబట్టారు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను పెట్టడం వలన కార్మికులు కట్టు బానిసత్వంలోకి నెట్టబడతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు లేబర్ కోళ్ల రద్దయ్యేంతవరకు ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలోఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దుకై ఫిబ్రవరి 5 న ఆలిండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో (ఏఐజేఏసీటీఓ)తలపెట్టిన ఛలో ఢిల్లీ పోస్టర్ను ఎస్.ఎన్.ఏ.ఎం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసాపురంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కారంపూడి దశమ్ బాబు మంగళవారం ఆవిష్కరించారు కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి బి. మల్లికార్జున రావు ,ఎన్ మధుసూదన్ రావు, జీవివి. స్వామి ,రాంజీ ,వెంకటరావు కేజీయా ,సాయి కుమారి, పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ ,అనిల్ కుమార్ ,బొర్రయ్య, చుక్కా. శ్రీనివాస రావు, పి. విజయబాబు, రమేష్ చంద్ తిరుపతి రావు, చిలకమర్రి శ్రీనివాసరావు ,బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు గోపాలరావు**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3:** ఈనెల 12వ తేదీన జరుప తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో కార్మికులతో కలిసి సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించిన జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ లు ఫిబ్రవరి 12న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ గత ఏడాది నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస హక్కులు కల్పించాలని, విద్యుత్ సవరణ చట్టం 2025ను ఉపసంహరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలనే డిమాండ్ తో తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్దు, కార్మికులు రాధ, స్రవంతి, స్వరూప, రమాదేవి, రజిత, శ్రావణి, సునీత, లక్ష్మి మ్మ, అరుణ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ ఎటపాక మండల స్టూడెంట్ విభాగం అధ్యక్షుడిగా రాకేష్

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :



వైస్సార్సీపీ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతీ ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందని ఎటపాక మండల స్టూడెంట్ విభాగం అధ్యక్షులు గా నియమితులైన మైసాక్షి రాకేష్ అన్నారు. తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయం నుండి నియామక పత్రం అందుకున్న తరువాత తమపై నమ్మకం ఉంచి ఈ పదవులలో నియమించిన ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి మ్మలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆర్ఎఈ శిక్షణకు దుమ్ముగూడెం మండల ఉపాధ్యాయుడు

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :



బెంగళూరులోని రీజనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ ఇంగి ష్లాష్ (ఆర్ఐఈ)లో 30రోజుల పాటు నిర హించబోయే కోర్స్ ఆఫ్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ (సీఈఎల్టీ) శిక్షణకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు రాష్ట్రం నుంచి మొత్తం 50 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయగా జిల్లా నుండిదుమ్ముగూడెం మండలం ఎంపీపీఎస్ పెద్దపాడు పాఠశాల లో ఎస్ జి టి మళ్ళ మోహన కుమార్ ఎంపికయ్యారు ఫిబ్రవరి 5 నుంచి మార్చి 6 వరకు వీరంతా శిక్షణ తీసుకోనున్నారు ఈ శిక్షణ హైదరాబాద్ ఎస్ సి ఈ ఆర్ ఈ చే నిర్వహిస్తారు సంవత్సర కాలంలో మూడుసార్లు ఈ శిక్షణ ఉంటుంది ఇది పూర్తిగా సర్టిఫికెట్ కోర్సు ఈ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఆర్ ఐ ఈ బెంగళూరువారుట్రైనింగ్ సర్టిఫికెట్ అందజేస్తారు ఇది మూడో బ్యాచ్ ఈ సంవత్సరంలోఈశిక్షణకు ఆంధ్రప్రదేశ్ కేరళ తెలంగాణరాష్ట్రాల నుండిఉపాధ్యాయులుహాజరుకానున్నారు ఈ ట్రైనింగ్ లో భాగంగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు ఒకరోజు మనరాష్ట్రంయొక్కసంస్కృతి సాంప్రదాయాలకుసంబంధించిప్రదర్శన చేయాల్సి ఉంటుంది ఆర్ ఐ ఈ శిక్షణకు ఎంపికైన మోహన్ కుమార్ ను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు...

**- సమయం ఇవ్వాలంటూ అభ్యర్థుల ఆందోళన**

పాల్వంచ టౌన్,ఫిబ్రవరి 03,ప్రభాతవార్త:



పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. అయితే పార్టీ బీఫారమ్ అందజేతలో జాప్యం కారణంగా కొంతమంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు మరికొంత సమయం ఇవ్వాలని కోరుతూ పాల్వంచ డివిజన్ కార్యాలయంలో ఆందోళనకు దిగారు. అభ్యర్థులందరికీ ఉపసంహరణ గడువు విషయమై స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల ఆలస్యం జరిగిందని వారు అధికారులకు తెలిపారు. దీంతో కొద్దిసేపు కార్యాలయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న ఎన్నికల అధికారులు అక్కడికి చేరుకుని అభ్యర్థులతో మాట్లాడి పరిస్థితిని శాంతింపజేశారు.



## పోలీస్ జాగిలాలతో గంజాయి హాట్స్పాట్స్ తనిఖీలు

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ సూచనలతో కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి హాట్స్పాట్స్ తనిఖీలు నిర్వహించారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి హాట్స్పాట్స్ గా గుర్తించబడిన ప్రదేశాలలో ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ తనిఖీలను నిర్వహించడం కోసం మత్తు పదార్థాలను కనిపెట్టే పోలీస్ జాగిలాలను ఉపయోగించడం




జరిగిందని వివరించారు. ఎవరైనా గంజాయి సరఫరా చేస్తున్నట్లుగానీ, అక్రమ రవాణా చేస్తున్నట్లుగానీ, సేవిస్తున్నట్లుగానీ తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సీఐ కోరారు.

## పిహెచ్సి లను తనిఖీ చేసిన డిఎమ్హెచ్ఓ

**- ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిపించాలి...**

**- సిజేరియన్లకు తావివ్వకూడదు...**

**- జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జిల్లాలోని జగన్నాథపురం ఎంపీ బంజర మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆశా డే సందర్భంగా తనిఖీ చేయడం జరిగినది. జగన్నాథపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గ్రామ ప్రజలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ శాశ్వత నిర్మాణం గురించి మాట్లాడడం జరిగినది. ఆషాడే సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్ నమోదు, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిపించాలని, సిజేరియన్లకు తావివ్వకూడాదు. గర్భిణీలను నమోదు చేసినప్పటి నుంచి కాన్పు అయ్యేంతవరకు వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ఉండాలి ,ప్రత్యేకంగా గుత్తి కోయ హ్యాబిటేషన్లలో ఈ కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టాలి .రికార్డులు సక్రమంగా నిర్వహించాలి. ఎం సి హెచ్ కార్డులు అర్హులందరికీ అందజేయాలని రక్తహీనత రాకుండా వారికి ఐరన్ మాత్రలు ఎప్పటికప్పుడు ఇస్తూ అవసరమైన వారిని ప్రభుత్వాసుపత్రికి తీసుకుని వెళ్లి వారికి రక్తం ఎక్కించాలని తెలియజేశారు అదే విధంగా గర్భిణీ స్త్రీలకు



తల్లులకు విహెచ్ఎన్ డి నిర్వహించినప్పుడు వారికి తల్లిపాల ప్రాముఖ్యత మరియు వ్యాధి నిరోధక టీకాలు వ్యక్తిగత శుభ్రత చేతుల శుభ్రత గురించి కుటుంబ నియంత్రణ గురించి కచ్చితంగా తెలియజేయాలని సూచించారు జిల్లాలో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతున్న లెప్రసీ నిర్మూలన కార్యక్రమంలో విజయవంతం చేయాలని మరియు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంను కూడాపటిష్టంగా నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని కాలేజీలలో మరియు పాఠశాలలలో సమావేశాలను నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని , ఆశలకు మరియు ఏఎన్ఎం లకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆశాడే నందు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా బుకింగ్ యాప్...

**- పారదర్శకమైన ఎరువుల పంపిణీ కోసమే యాప్..**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్లో యూరియా బుకింగ్ యాప్ను విజయవంతంగా అమలు చేస్తూ, రైతులకు అవసరానికి అనుగుణంగా, పారదర్శకంగా యూరియా ఎరువుల పంపిణీ జరుగుతోంది. యాప్లో నమోదైన వివరాల ప్రకారం... పీపిబి రైతులు: 5,008 మంది రైతులు 5,036 బుకింగ్స్ చేసి, మొత్తం 23,125 యూరియా బస్తాలు బుక్ చేయగా, వాటిలో 15,773 బస్తాలు ఇప్పటికే కొనుగోలు చేయబడ్డాయి. ఎన్డీఎస్ (నాన్ డిజిటలీ సైన్డ్) రైతులు: 772 మంది రైతులు 775 బుకింగ్స్ చేసి, 4,430 బస్తాలు బుక్ చేయగా, 3,228 బస్తాలు కొనుగోలు చేశారు. కౌలుదారుల రైతులు (టేనంట్ ఫార్మర్స్) కింద 46 మంది కౌలుదారులు 48 బుకింగ్స్ చేసి, 227 బస్తాలు బుక్ చేయగా, 172 బస్తాలు కొనుగోలు చేయబడ్డాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం రైతులు: 5,826 ఉండగా... 5,859 బుకింగ్స్ జరిగాయి. మొత్తం 27,782 బుక్ చేసిన యూరియా బస్తాలకు గాను, మొత్తం 19,173 యూరియా బస్తాలు కొనుగోలు చేసారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా: ఎరువుల అక్రమ




నిల్వలు మరియు బ్లాక్ మార్కెటింగ్ను అరికట్టడంపంట అవసరానికి అనుగుణంగా యూరియా పంపిణీ, కౌలుదారుల రైతులకు కూడా ప్రాధాన్యం మండల, జిల్లా స్థాయిలో రియల్టైమ్ పర్యవేక్షసాధ్యమవుతున్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అందువల్ల రైతులు కేవలం అధికారిక యూరియా బుకింగ్ యాప్ ద్వారానే బుకింగ్ చేయాలని, తద్వారా సమాన పంపిణీ, సమయానికి సరఫరా, పూర్తి పారదర్శకత సాధ్యమవుతాయని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది. రైతులు ఫీల్డ్ స్థాయి సిబ్బందితో సహకరించి, ఎరువుల అవసరాల కోసం డిజిటల్ బుకింగ్ విధానాన్ని వినియోగించి, వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కోరింది.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరి పాటించాలి

**- మణుగూరు సీఐ పాటీ నాగబాబు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 03 :** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరి పాటించాలని మణుగూరు సిఐ పాటి నాగబాబు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు సురక్ష బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో మాట్లాడారు. మణుగూరు సురక్ష బస్టాండ్ సమీపంలో రిఫ్లెక్టివ్ డెలినేటర్లు పోస్టు ఏర్పాటు చేశామని, పోలీస్ నిర్దేశించిన ప్రకారం ఆటోలు వెళ్లాలని, లేనియెడల కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నగేష్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



## ఈ 5 నుంచి మణుగూరులో నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు

**- మణుగూరు ఎంపీడీవో టి. శ్రీనివాసరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, పిబ్రవరి 03 :**



పినపాక నియోజకవర్గంలో మండల స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు నియోజక వర్గ స్థాయి లో పాల్గొనుటకు రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకు మణుగూరులో ఈ నెల 5,6 తేదీల్లో నియోజక వర్గ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మణుగూరు ఎంపీడీవో టి. శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు జిల్లా పరిషత్ కో ఎడ్యుకేషన్ ఉన్నతపాఠశాలలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, కారమ్స్, చెస్ పోటీలు, మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంలో పుట్ బాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 5న బాలురు, మెన్ కు, ఈ నెల 6న బాలికలు, ఉమెన్ విభాగాలలో శ్రడాంశాలు నిర్వహించబడును, కావున ఏడు మండలాలు బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం, ఆళ్ళపల్లి, గుండాల విద్యా శాఖాదికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం కోరారు.

## శ్రీశ్రీశ్రీ సాతి భవానిల మహాజాతర ప్రారంభం...

**- కన్నుల పండువగా అమ్మవార్ల విగ్రహ ప్రతిషాప**

**- భక్తిశ్రద్ధలతో భోగ్ బండారో, హోమాలు**

**- జాక్ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్**



**లక్ష్మీ మ్రదేవిపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

బంజారాల ఆరాధ్యదైవాలు అయిన శ్రీశ్రీశ్రీ సాతి భవాని అమ్మవార్ల మహాజాతర ఉత్సవం ఎంతో వైభవంగా ప్రారంభమైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం బావోజీతండా గ్రామ పంచాయతీ, శేఖరం బంజర గ్రామంలోగల శ్రీ జగదాంబ మేరామా, సంత్ సేవాలాల్ మహరాజ్ దేవస్థానం ప్రాంగణంలో మంగళవారం నుండి ఈనెల 9వ తేదీ వరకు వారం రోజులపాటు జరగనున్న మహాజాతర సందర్భంగా తొలిరోజు గుగులోత్ భీముడు నాయక్ సౌజన్యంతో అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా జరిగింది. బంజారాల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ శంకర్నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ మహాజాతరలో భాగంగా సాధు సంత్ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోగ్బండారో, హోమాలు, అభిషేకాలు నిర్వహించి మత్రాల్ భవాని, మేరామా జగదంబ భవాని, జ్వాల్ప భవాని, తుల్జా భవాని, ద్వాలంగళ్ భవాని, హింగ్లా భవాని, కేంకాళి భవాని అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠాపన చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతోపాటు మహబూబాబాద్, ఖమ్మం, ములుగు జిల్లాల నుంచి సాధు సంత్లు, బంజారా ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఈ మహాజాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో కొలుచుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరునాయక్ మాట్లాడుతూ... ప్రత్యేకమైన సంస్కృతి, భాష, ఆచారాలతో కూడిన బంజారా సమాజం తరతరాలుగా మంత్రాల్ భవానీ, కేంకాళి భవానీ, హింగ్లా భవానీ, మేరామా జగదాంబ భవానీ, తుల్జా భవానీ, జ్వాల్ప భవానీ, ద్వాలంగళ్ భవానీగా ప్రసిద్ధి చెందిన ఏడుగురు భవానీ దేవతలను పూజిస్తున్నట్లు చెప్పారు. అక్క చెల్లెల్లు అయిన ఈ ఏడుగురు దేవతలను కలిపి సాతి భవాన్లుగా పిలుచుకుంటారన్నారు. వీరిలో పెద్ద భవాని అయిన తుల్జ భవాని యావత్ హిందూ సమాజంచే శక్తిపీఠంగా విరాలజిల్లుతూ పూజలందుకుంటున్నారు. ఛత్రపతి శివాజి మహరాజ్ కాలంలో ఆయనకు తుల్జభవాని అమ్మవారు స్వయంగా ఖడ్గం అందించారని, ఆ ఖడ్గం ద్వారా ఛత్రపతి శివాజి అనేక యుద్ధాల్లో విజయం సాధించినట్లు చరిత్ర చెబుతుందని గుర్తుచేశారు. బంజారాల సం స్కృతి, సంప్రదాయాలలో అంతర్భాగంగా ఉన్న ఏడుగురు దేవతలను ఉత్తరభారతదేశంలోని గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, దక్షిణ భారతదేశంలోని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పూజిస్తూ ఆయా దేవతల కరుణాకటాక్షాలను పొందుతారని చెప్పారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఏడుగురు అమ్మవార్లను ఒకేచోట ప్రతిష్ఠించి పూజించి మహాజాతర నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ మహాజాతరకు బంజారాలతోపాటు హిందూ సమాజం అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారి గణేష్ మహారాజ్, సాధువులు తేజావత్ రాములు, సురేష్, రమేష్, బాలు, శంకర్, రాందాస్, రాంపాల్, చంద్రకళ, నీలా, సోమ్లా, సక్రు, జేఏసీ ప్రధాన కార్యదర్శులు ధారావత్ కాన్షిరామ్, గుగులోతు కేశవ్, బానోత్ మోహన్, బాలకృష్ణ, బాబూలాల్, గుగులోతు బద్రు, గోబ్రియా, నూనావత్ రవి, హనుమంతు, జాటోత్ భరత్, గుగులోత్ చందర్, విష్ణు, నరేష్, చంటి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

